జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 15 ఏప్రిల్ 2026 | సంపుటి: 19 | సంచిక: 38 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , వైశాఖ మాసము , తిథి: షష్టి - 19:05:09 వరకు నక్షత్రంమూల - నిండా రాత్రి వరకు కరణంవణిజ - 19:05:09 వరకు పక్షంకృష్ణ యోగంవారీయన - 17:09:13 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మహిళా బిల్లు, డిలిమిటేషన్‌పై 16న చర్చ

**బిల్లుపై ఎంపిలకు సమాచారం**

**న్యూఢిల్లీ,ఏప్రిల్14(ప్రజాజ్యోతి):** దేశంలో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులకు రంగం సిద్ధమైంది. ఈ నెల 16న వీటిని పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ రెండింటి గురించి

మిగతా1 2లో..

## నిధుల దుర్వినియోగంపై కలెక్టర్ సీరియస్

**ముగ్గురు పంచాయితీ కార్యదర్శుల సస్పెన్షన్**

**నాగర్‌కర్నూల్,ఏప్రిల్14(ప్రజాజ్యోతి):** నాగర్ కర్నూల్ జిల్లాలో ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సస్పెండ్ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లు, ఈ-గ్రామ్

మిగతా 2లో..

# మహిళా బిల్లుతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దు

- మహిళా బిల్లులను తక్షణమే అమలు చేయాలి
- డీ లిమిటేషన్‌పై విస్తృత చర్చ జరపాలి
- ప్రధాని మోడీకి సీఎం రేవంత్ బహిరంగ లేఖ



**హైదరాబాద్,ఏప్రిల్14(ప్రజాజ్యోతి):** మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న వేళ.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ప్రధాని మోదీకి బహిరంగ లేఖ రాశారు. మహిళా రిజర్వేషన్లతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పెంపుపై అఖిలపక్ష భేటీ నిర్వహించాలని కోరారు. జాతీయస్థాయిలో విస్తృత అభిప్రాయ సేకరణ తర్వాతే డీలిమిటేషన్ చేయాలని కోరారు. కీలక నిర్ణయాల్లో రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలి.

మిగతా 2లో..

# వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

- చట్టసభల్లో వారి ఉనికి చాటేందుకు అవకాశం
- దేశ మహిళలకు లేఖలో ప్రధాని మోడీ వెల్లడి
- అంబేడ్కర్‌కు ప్రధాని నరేంద్ర మోడీ నివాళులు
- దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి అపూర్వమని వెల్లడి



**న్యూఢిల్లీ,ఏప్రిల్14(ప్రజాజ్యోతి):** రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలవుతాయని, దీంతో మన రాజ్యాంగం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ మేరకు ఆయన దేశ మహిళలకు ఓ లేఖ రాసి దాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. ప్రస్తుతం పలు రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారు. అదేవిధంగా చట్ట సభల్లోనూ వారి ఉనికిని చాటేందుకే ఈ రిజర్వేషన్ల ప్రక్రియ మొదలుపెట్టాం. పార్లమెంట్‌లో ఏప్రిల్ 16 నుంచి జరగనున్న మూడు రోజుల

మిగతా 12లో..

## దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

- బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి
- తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట
- దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు
- ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్14(ప్రజాజ్యోతి):** దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్ల లాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేడ్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు

మిగతా 2లో..

# పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

- ప్రధాని మోడీతో ట్రంప్ ఫోన్ సంభాషణ
- హర్మూజ్ జలసంధి వద్ద టెన్షన్ టెన్షన్
- 15 యుద్ధనౌకలను మోహరించిన అమెరికా
- పశ్చిమాసియాలో కమ్ముకున్న యుద్ధ మేఘాలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్14(ప్రజాజ్యోతి):** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తీవ్రరూపం దాల్చిన వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. దాదాపు 40 నిమిషాల పాటు వీరు సంభాషించినట్లు సమాచారం. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్-అమెరికాల మధ్య ద్వైపాక్షిక సహకారం, హర్మూజ్ జలసంధిని తెరవడంపై ప్రధానంగా చర్చించినట్లు ప్రధాని మోదీ

మిగతా 2లో..

# పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

- కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పి తీరాలి
- కేటీఆర్ పాదయాత్రలు చేసినా ప్రజలు నమ్మరు
- కాంగ్రెస్ కమిటీ బాధ్యత స్వీకారంలో పీసీసీ చీఫ్



**ఖమ్మం,ఏప్రిల్14(ప్రజాజ్యోతి):** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్.. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్‌పై మహేశ్ కుమార్ గౌడ్

మిగతా 12లో..

## అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కేసీఆర్‌దే

- గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోంది
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో బీఆర్ఎస్ నేత కేటీఆర్
- భారత ప్రజాస్వామ్య పటిష్ఠతకు అంబేడ్కర్ కృషి
- ఆయన రాజ్యాంగంతో ఐక్యంగా దేశం అభివృద్ధి
- జయంతి వేడుకల్లో మాజీమంత్రి హరీష్ రావు



**హైదరాబాద్,ఏప్రిల్14(ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు

మిగతా 12లో..




# సంపాదకీయం

## యుద్ధోన్మాద మత్తు దిగితేనే.. ప్రపంచశాంతి !

నోబెల్ శాంతి బహుమతి కావాలని కోరుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్..యుద్ధోన్మాదిగా మారాడు. ఆయనకు తోడుగా ఇజ్రాయల్ ప్రధాని బెంజిమెన్ న ఎతన్యాహు తోడయ్యారు. వీరిద్దరు కలసి ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్న తీరుతో ప్రపంచ దేశాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. ఓ రకంగా చెప్పాలంటే అమెరికా ఎంతగా నష్టపోయినా సరే ట్రంప్ మాత్రం యుద్ధాన్ని వీడేది లేదన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. చర్చలు విఫలం అయితే దానికి ఎక్కువ బాధ్యత అమెరికాదే. ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టిందే వారు. ఇప్పుడు దానికి అణుబూచి రంగు పులిమి ఇరాన్‌ను దెబ్బతీయాలని చూడడం సరికాదు. నిజానికి ప్రపంచదేశాలు ట్రంప్ తీరుపై గళమెత్తాలి. కానీ ఏ దేశం కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. భారత్ కూడా మాటకూడా మాట్లాడడం లేదు. ఎందుకంటే ఇప్పుడు యుద్ధం ముగించకుంటే చమురు మంటలు అన్ని దేశాలను దహించి వేస్తాయి. దీంతో సామాన్య ప్రజలు అల్లాడుతారు. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారాయి. పాకిస్థాన్ వేదికగా జరిగిన ఈ చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లే కన్పించినా.. చివరి నిమిషంలో వీటికి బ్రేక్ పడింది. ఇందుకు కారణం అణు కార్యకలాపాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడమేనని తాజాగా తెలిసింది. 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధి నిలిపివేయాలని అమెరికా ప్రతిపాదన పెట్టగా, అందుకు ఇరాన్ నిరాకరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. యురేనియం శుద్ధిని ఐదేళ్ల పాటు మాత్రమే నిలిపివేస్తామని టెహ్రాన్ చెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు అగ్రరాజ్యం సమ్మతించకపోవడంతోనే చర్చలు ఆగిపోయినట్లు తెలిపాయి. వాస్తవానికి టెహ్రాన్ శాశ్వతంగా యురేనియం శుద్ధిని నిలిపివేయాలని ట్రంప్ యంత్రాంగం ముందునుంచీ డిమాండ్ చేసింది. కానీ చర్చల సమయంలో దాన్ని 20 ఏళ్లకు తగ్గించడం గమనార్హం. అయితే ఈ పీటముడి ఇలాగే ఉంటుందా...అమెరికా మళ్లీ యుద్ధానికి కాలుదువ్వుతుందా అన్న ఆందోళన ప్రపంచ దేశాలను కలచివేస్తోంది. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా-ఇరాన్ మధ్య ఈ స్థాయిలో అత్యున్నత స్థాయి సమావేశం జరగడం మళ్లీ ఇప్పుడే. ఇస్లామాబాద్‌లో జరిగిన ఈ భేటీలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ సహా ఇరుదేశాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దాదాపు 20 గంటల పాటు ఈ చర్చలు సాగాయి. 80శాతం అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఒప్పందం దాదాపు కుదిరినట్లుగానే కన్పించింది. కానీ, కాసేపటికే అవి విఫలమయ్యాయని పాక్ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఈ చర్చలు పూర్తిగా నిలిచిపోలేదని, రెండోదశ ముఖాముఖి భేటీకి ఇరుదేశాలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇదే విషయాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. డీల్ కుదుర్చుకునేందుకు తాము సుముఖంగానే ఉన్నామని ఇరాన్ తమతో చెప్పినట్లు తెలిపారు. ఈ చర్చలు సాఫీగా సాగేలా పట్టువిడుపులు ఉండాల్సిందే. దెబ్బతిన్న ఇరాన్ పునరుద్ధరణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ఎందుకంటే చమురు సంక్షోభంముదరకుండా చూసుకోవాలి. ఇప్పటికే బ్యారెట్ ధర 113 డాలర్లకు చేరింది. ఇది ఆయా దేశాలపై మోయలేని భారం చూపనుంది. అందుకే పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచం ఇంధన సంక్షోభంలో చిక్కుకుపోయింది దాంతో రానున్న వారాల్లో చమురు ధరలు గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ కూడా హెచ్చరించారు. హర్మూజ్‌లో నౌకల రాకపోకలు మొదలైనా.. రవాణా మునుపటి స్థాయికి చేరేవరకు ఈ మోత ఉంటుందని హెచ్చరించారు. హర్మూజ్ లో నౌకల రాకపోకలు గణనీయస్థాయిలో పెరిగే వరకు ఇంధన ధరల అధికంగా ఉండొచ్చు. పెరుగుతూనే ఉండొచ్చు .కూడా ము÷ఎద్ధం ముగిస్తే తప్ప చమురు ధరలు తగ్గొచ్చని అందరూ అంచనా వేస్తున్నారు. ఇక నవంబర్‌లో జరగనున్న మిడ్‌టర్మ్ ఎన్నికల వరకు ఇంధన ధరలు ఎక్కువగానే ఉండొచ్చని ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా సూచనప్రాయంగా వెల్లడించారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో మార్చి నెలలో గల్ఫ్ దేశాల నుంచి చమురు ఉత్పత్తి భారీగా తగ్గిందని ఒపెక్ విడుదల చేసిన డేటా ప్రకారం వెల్లడవుతోంది. ఇరాక్‌లో దాదాపు 61శాతం మేర ఉత్పత్తి తగ్గింది. ఫిబ్రవరిలో రోజుకు 4.2 మిలియన్ బ్యారెళ్ల నుంచి మార్చిలో రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయింది. కువైట్‌లో 53శాతం, యూఏఈలో 44 శాతం, సౌదీ అరేబియా 23 శాతం ఉత్పత్తి తగ్గిపోయింది. ఇక చమురు సరఫరాలో కీలకమైన పైప్‌లైన్ ఇరాన్ దాడుల్లో దెబ్బతినడంతో రోజూవారీ 7 మిలియన్ల బ్యారెళ్ల నుంచి 7 లక్షల బ్యారెళ్లకు పడిపోయిందని సౌదీ మీడియా వెల్లడించింది. మొత్తంగా ఒపెక్ దేశాలు చేసే ఉత్పత్తి 27 శాతం మేర కుంగింది. ఇదిలాఉంటే.. హర్మూజ్ జలసంధిని దిగ్బంధించాలన్న అగ్రరాజ్యం అమెరికా నిర్ణయాన్ని చైనా తీవ్రంగా తప్పుబట్టింది. జలసంధిలో తమ నౌకల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. అందుకు తగ్గట్టే ట్రంప్ హెచ్చరికలను పట్టించుకోకుండా.. అమెరికా ఆంక్షలున్న చైనా ట్యాంకర్ హర్మూజ్‌ను దాటింది. మరిప్పుడు దీనిపై యూఎస్ నౌకాదళం ఎలా స్పందిస్తుందో తెలియాల్సి ఉంది. మొత్తంగా ఈ దోబూచులాట ఆగాలి.

# పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

మొదటిపేజీ తరువాయి..

'ఎక్స్' వేదికగా వెల్లడించారు. అమెరికా-ఇరాన్‌ల మధ్య శాంతి చర్చలు విఫలమైన వేళ అగ్రనేతల సంభాషణ ప్రాధాన్యం సంతరించుకుంది. మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారంలో సాధించిన గణనీయ పురోగతిని సమీక్షించాం. అన్ని రంగాల్లో సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం



చేసేందుకు కట్టుబడి ఉన్నాం. పశ్చిమాసియాలో పరిస్థితులపైనా చర్చించాం. హర్మూజ్‌ను తెరవడం, సురక్షితంగా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోదీ పేర్కొన్నారు. ఈ పరిణామాలపై భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ స్పందించారు. ఇద్దరి నేతల మధ్య సంభాషణ సానుకూలంగా సాగిందన్నారు. పశ్చిమాసియా లో నెలకొన్న పరిణామాలను ప్రధాని మోదీకి ట్రంప్ వివరించారని తెలిపారు.

మరోవైపు ఇరాన్ ఓడరేవులు, తీర ప్రాంతాలను దిగ్బంధించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశించిన నేపథ్యంలో యూఎస్ సైన్యం రంగంలోకి దిగింది. ఇరాన్ ఓడరేవుల నుంచి ఒక్క నౌకను బయటకు రానీయకుండా, మరో నౌకను ఇరాన్ తీర ప్రాంతంలోకి పోనీయకుండా అడ్డుకునేందుకు అమెరికా పశ్చిమాసియా జలాల్లో అత్యంత శక్తిమంతమైన యుద్ధ నౌకలను మోహరించింది. ఈ ఆపరేషన్‌లో 15 అధునాతన యుద్ధనౌకలను మోహరించినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ అధికారికంగా ప్రకటించింది. అమెరికా చర్యలతో హర్మూజ్ జలసంధిలో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఇరాన్ అడ్డుకునేందుకు అమెరికా త్రిముఖ వ్యూహంతో ముందుకెళ్తోంది. సముద్ర జలాల్లో ఉండి గాలిలో, నేలపై, సముద్ర మార్గంలో ఇలా అన్ని విధాల దాడులను తిప్పికొట్టి, ఇరాన్‌ను దెబ్బకొట్టేందుకు అమెరికా 15 అత్యంత శక్తిమంతమైన యుద్ధ నౌకలను మోహరించింది. ఇరాన్‌ను అన్ని వైపులా అడ్డుకునే సామర్థ్యం వీటి సొంతం. అమెరికా మోహరించిన వాటిలో యూఎస్ఎస్ అబ్రహం లింకన్, డిస్ట్రాయర్ నౌకా దళం, ట్రిపోలీ యాంఫిబియస్ గ్రూప్ ఉన్నాయి. అమెరికా చాలా ప్రతిష్టాత్మకంగా భావించే యూఎస్ఎస్ అబ్రహం లింకన్ యుద్ధ నౌక గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ యుద్ధ నౌక ఇప్పుడు ఇరాన్‌ను అడ్డుకోవడంలో కీలకంగా వ్యవహరించనుంది. దీనిపై ఉండే వందలాది యుద్ధ విమానాలు క్షణాల్లో ఇరాన్ లక్ష్యాలను ఛేదించగలవు. అలాగే, 11 డిస్ట్రాయర్ నౌకలను అమెరికా ఇరాన్ జలాల్లో మోహరించింది. వీటిలో యూఎస్ఎస్ బైన్‌బ్రిడ్జ్, యూఎస్ఎస్ థామస్ హడ్నర్, యూఎస్ఎస్ జాన్ ఫిన్, యూఎస్ఎస్ మైఖేల్ మర్ఫీ, యూఎస్ఎస్ మిట్చర్ వంటివి ఉన్నాయి. ఈ నౌకలు శత్రు క్షిపణులను అడ్డుకోవడం, సముద్రపు దాడులను తిప్పికొట్టడంలో చాలా చురుగ్గా వ్యవహరిస్తాయి. యూఎస్ఎస్ ట్రిపోలీ, యూఎస్ఎస్ న్యూ ఓర్లీన్స్, యూఎస్ఎస్ రష్‌మోర్ నౌకలతో కూడిన ఈ బృందం సముద్రం నుంచి భూమిపైకి దాడులు చేయగల మెరైన్ దళాలు ఇందులో ఉంటాయి. మొత్తం ఇరాన్ తీర ప్రాంతాన్ని మొత్తాన్ని తన ఆధీనంలోకి తీసుకునేందుకు అమెరికా తన శక్తినంతా కూడగట్టుకున్నట్లు కనిపిస్తోంది. గతవారం పాకిస్థాన్ వేదికగా ఇరాన్- అమెరికా ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు అర్ధాంతరంగా ముగిశాయి. అణు అంశం విషయంలో ఇరాన్ వెనక్కి తగ్గకపోవడంతో అమెరికా వైస్ ప్రెసిడెంట్ పాక్ నుంచి ఉన్నపళంగా యూఎస్ వెళ్లిపోయారు. చర్చలు విఫలమైన మూడు గంటల్లోనే ఇరాన్ ఓడరేవులను దిగ్బంధించాలని ట్రంప్ ఆదేశాలు జారీ చేశారు. ఈ దిగ్బంధం ద్వారా ఇరాన్ ఎగుమతులు, దిగుమతులను పూర్తిగా నిలిపివేయడమే లక్ష్యంగా అమెరికా పెట్టుకుంది. ప్రపంచ చమురు మార్కెట్‌లో కీలక పాత్ర పోషించే ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు ఇది పెద్ద దెబ్బ అవుతుందని అమెరికా భావిస్తోంది. ఇదే అదునుగా సైనిక శక్తిని ప్రదర్శించడం ద్వారా ఇరాన్‌ను లొంగదీసుకోవాలనే ప్రయత్నంలో అమెరికా ఉన్నట్లు తెలుస్తోంది.

# మహిళా బిల్లుతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దు

మొదటిపేజీ తరువాయి..

డీలిమిటేషన్‌పై అన్ని రాష్ట్రాలు, రాజకీయపార్టీల ఏకాభిప్రాయం సాధించాలి. నియోజకవర్గాల పెంపులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయొద్దు. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతిస్తుంది. తక్షణమే ఈ రిజర్వేషన్లు అమలు చేయాలి.



పెంచాలనుకుంటున్న 272 లోక్‌సభ సీట్లలో 50 శాతం అంటే..136 ప్రొరేటా(జనాభా ప్రాతిపదికన), మిగిలిన 50శాతం (136 సీట్లు) రాష్ట్రాల స్థూల ఆర్థికవృద్ధి రేటు ఆధారంగా పునర్విభజన చేయాలని రేవంత్‌రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ వేర్వేరు అంశాలని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల అమలును ఆలస్యం చేయకూడదని అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్ తన లేఖలో మహిళా రిజర్వేషన్లకు దేశవ్యాప్తంగా విస్తృత మద్దతు ఉందని పేర్కొన్నారు. రాష్ట్రాల వారీగా అసెంబ్లీ స్థానాల్లో మహిళా కోటాను తక్షణమే అమలు చేస్తే, దేశమంతా స్వాగతిస్తుందని తెలిపారు. ఈ అంశాన్ని డీలిమిటేషన్‌తో అనుసంధానం చేయడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆందోళనలు వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే డీలిమిటేషన్ చేపడితే.. దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ పక్రియ తాత్కాలికంగా కొన్ని రాజకీయ పార్టీలకు, ముఖ్యంగా బీజేపీకి లాభం చేకూర్చవచ్చని.. కానీ దీర్ఘకాలంలో దేశానికి నష్టం కలిగించే ప్రమాదం ఉందని తెలిపారు. పార్టీ ప్రయోజనాల కంటే జాతీయ ప్రయోజనాలే ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. లోక్‌సభ డీలిమిటేషన్ విషయంలో కేవలం జనాభా నిష్పత్తి ఆధారిత విధానాన్ని కాకుండా.. ఇతర ప్రత్యామ్నాయ నమూనాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను గౌరవిస్తూ జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయం సాధించాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ తన లేఖలో పేర్కొన్నారు. దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమగ్ర చర్చలు జరిపి నిర్ణయం తీసుకోవాలని ప్రధాని మోదీని కోరారు.

## నిధుల దుర్వినియోగంపై కలెక్టర్ సీరియస్

మొదటిపేజీ తరువాయి..

స్వరాజ్ పోర్టల్ మార్గదర్శకాలను పాటించకుండా నిధుల దుర్వినియోగానికి పాల్పడుతూ, విధి నిర్వహణలో తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శించి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వంగూరు మండలం పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎ÷ఎ పంచాయతీ కార్యదర్శి పి.కిషన్, కొల్లాపూర్ మండలం పరిధిలోని సింగోటం గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎఎఎ పంచాయతీ కార్యదర్శి పి. అర్జునయ్య, అలాగే కొల్లాపూర్ మండలం అంకిరావుపల్లి గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎఎఎ పంచాయతీ కార్యదర్శి ఆర్. ప్రేమచందలను విధుల నుండి సస్పెండ్ సస్పెండ్ చేశారు. అదేవిధంగా పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించిన కారణంగా వంగూరు, కొల్లాపూర్ మండలాల పంచాయతీ అధికారులకు షోకాస్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## మహిళా బిల్లు, డిలిమిటేషన్‌పై 16న చర్చ

మొదటిపేజీ తరువాయి..

పార్లమెంటరీ వ్యవహారాలశాఖ ఎంపీలకు సమాచారమిస్తూ.. సంబంధిత ప్రతులను వారికి పంపింది. నూతన బిల్లు ప్రతిపాదనల ప్రకారం.. రాష్ట్రాల్లో 815 వరకు లోక్‌సభ స్థానాలు పెరగనుండగా, కేంద్రపాలిత ప్రాంతాల్లో 35 వరకు స్థానాలకు పెరిగే అవకాశముంది. దీంతో మొత్తం లోక్‌సభ స్థానాలు 543 నుంచి 850కి చేరొచ్చని సమాచారం. లోక్‌సభలో దీనికి సంబంధించిన బిల్లు ఆమోదం పొందాక కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుచేసి, సీట్ల పెంపు పక్రియను పూర్తిచేసి 2029 ఎన్నికల్లో అమలుచేసే దిశగా భావిస్తున్నట్టు తెలుస్తోంది.

## జాతీయ రహదారులపై ఓవర్‌లోడ్‌కు చెక్

### ఇకనుంచి భారీగా జరిమానా విధింపు
### నేటినుంచే అమల్లోకి వచ్చిన నిబంధన

న్యూఢిల్లీ,ఏప్రిల్14(ప్రజాజ్యోతి): జాతీయ రహదారులపై ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాహనాలకు చెక్ పెట్టేందుకు కేంద్రం కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాహనాలకు విధించే జరిమానాలను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ సవరించింది. కొత్త నిబంధనలు ఏప్రిల్ 15 నుంచి అంటే నేటినుంచే అమల్లోకి వస్తాయి. దీని ప్రకారం.. వాహనానికి అనుమతించిన బరువు కంటే అదనంగా ఉన్న భారాన్ని బట్టి జరిమానా వసూలు చేస్తారు. ఈ మేరకు నేషనల్ హైవేస్ ఫీ ఫోర్త్ అమెండ్‌మెంట్ రూల్స్, 2026ని మోర్త్ నోట్గి÷ చేసింది. 10 శాతం వరకు ఓవర్‌లోడ్‌కు ఎటువంటి జరిమానా విధించరు. 10 నుంచి 40 శాతం వరకు ఓవర్‌లోడ్‌కు సాధారణ టోల్ రుసుము కంటే 2 రెట్లు అధికంగా రుసుము వసూలు చేస్తారు. 40 శాతం కంటే ఎక్కువ ఓవర్‌లోడ్‌తో వెళితే సాధారణ టోల్ రుసుము కంటే 4 రెట్లు అధికంగా విధిస్తారు. ఓవర్‌లోడ్‌కు విధించే జరిమానాను ఫాస్టాగ్ ద్వారానే చెల్లించాల్సి ఉంటుంది. టోల్‌ఎ÷-లాజా వద్ద బరువు కొలిచే ఏర్పాటు లేకపోతే ఎలాంటి రుసుములూ ఉండవు. రహదారుల భద్రతను పెంపొందించడం, రహదారి మౌలిక సదుపాయాలను రక్షించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

# దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

మొదటిపేజీ తరువాయి..

కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేద్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామ న్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేక పోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని

తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తున్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు.



కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేడ్కర్ మార్గదర్శనం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టాం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుంది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయి. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారు. తెలంగాణకు తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తాం అని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.


గత 20 సం॥లుగా పాలమూరు జిల్లా చరిత్రలోనే కనివినీ ఎరుగని రీతిలో అద్భుతమైన ఫలితాలను సాధిస్తున్న కళాశాల 'ప్రతిభ'

IPE-2026 RESULTS

MPC-I
468 K.Rishika
468 R.Rishitha
468 K.Chandana
468 S.Prasanna Thara
468 Y.Nandha Kishore
468 D.Appoorav Raj
468 G.Jashwanth
468 J.Rithwik Kumar
468 V.Hrushikesh
467-10 Stu.
466-16 Stu.
465-14 Stu.

MPC-I లో 460 కు పైగా మార్కులు సాధించిన వారు 106

BiPC-I 438 Dandu Manasa
BiPC-I 437 R.Navya
BiPC-I 437 Rumana Firdous
BiPC-I 437 Hania Qurrathulain
BiPC-I 437 Iqra Rahmath

MPC-II 994 E.Vaishnavi
MPC-II 993 U.Vaishnavi
MPC-II 993 D.Harshitha
MPC-II 993 K.Raghavi
MPC-II 992 K.Shrivally
BPC-II 992 K..Vaishnavi
BPC-II 991 P.Supraja

అడ్మిషన్లు ప్రారంభమైనవి

Separate Hostel Facility for Boys & Girls

MPC-I, BPC-I లో 400కు పైగా మార్కులు సాధించిన వారు 432

MPC-II, BPC-II లో 900కు పైగా మార్కులు సాధించిన వారు 508

శ్రీ సాయి విద్యా సంస్థలు
ప్రతిభ జూనియర్ కళాశాలలు
IIT & MEDICAL ACADEMY
మహబూబ్‌నగర్.
వివరాలకు : 8125214952, 93462 32166, 88012 31229, 94404 55261, 99486 68669, 94923 51182.

## కట్నం లేని పెళ్లికి 'ఆడపడుచుల' అండ

### - మంగల్ మోట గ్రామం ఆదర్శం!





**నేరడిగొండ, ఏప్రిల్ 14 ప్రజాజ్యోతి :** ఆఊరిలో కట్న కానుకల ప్రస్తావన ఉండదు.. ఆడంబరాలకు తావుండదు.. పేదింటి పెళ్లికి ఊరంతా చుట్టమై అండగా నిలుస్తుంది. ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని మంగల్ మోట (తర్నం బి) గ్రామం సామాజిక మార్పుకు వేదికై నిలిచింది. కట్న కానుకలను నిషేధిస్తూ గ్రామ పెద్దలు తీసుకున్న నిర్ణయానికి ఊరి ఆడపడుచులు తమ వంతు సాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.గ్రామ పెద్దల ఆదేశాల మేరకు మంగల్ మోట గ్రామంలో కట్న కానుకలను పూర్తిగా నిషేధిస్తూ గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానం చేసుకున్నారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన కుంరం వీర జ్యోతి వివాహం ఇంద్రవెల్లి మండలం డోంగర్ గావ్ గ్రామానికి చెందిన మడావితో నిశ్చయమైంది. కట్నం లేని ఈ పెళ్లికి అండగా నిలవాలని నిర్ణయించుకున్న గ్రామంలోని 62 కుటుంబాల ఆడపడుచులు తాము పొదుపు చేసుకున్న రూ. 55,550 ఆర్థిక సాయాన్ని పెళ్లి కుమార్తెకు అందజేసి పెద్ద మనసు చాటుకున్నారు.ఘనంగా గిరిజన సంప్రదాయ వివాహం మంగళవారం గిరిజన సంప్రదాయాలు, సాంస్కృతిక వైభవం మధ్య గ్రామస్తులందరి సమక్షంలో ఈ వివాహం అత్యంత వేడుకగా జరిగింది.

పేదింటి యువతి పెళ్లికి ఊరంతా ఏకమై ఆర్థికంగా, నైతికంగా అండగా నిలవడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవు తోంది. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ కుంరం భీంరావ్, కుంరం అమృత రావు, దేవారి పేందుర్ మారుతి, మహాజన్ సిడం శ్యురావ్, కుంరం గంగారాం, జుగ్నాక్ నాందేవ్, ఉప సర్పంచ్ అత్రం ఈశ్వర్, మాజీ ఉప సర్పంచ్ తొడసం మన్కు, సిడం గంగారాం, కుంరం తుల్సిరం, మెస్రం లింగు, పెందూర్ భాపు రావు, కుంరం రామారావు, యూత్ సభ్యులు మడవి తుకారాం, మెస్రం ప్రవీణ్, తొడసం రవి, పెందూర్ సుంగు, కుంరం సంతోష్, అర్క శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ వర్గాలకు ఎట్టకేలకు దక్కిన న్యాయం

### - రంగు రాజేశం, కన్వీనర్, సామాజిక న్యాయ వేదిక



**మంచిర్యాల, 14, ఏప్రిల్ (ప్రజాజ్యోతి) :** బీసీ వర్గాల రిజర్వేషన్ల విషయంలో ఇరవై రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న అన్యాయానికి ముగింపు పలుకుతూ భారత సుప్రీంకోర్టు ఇటీవల వెలువరించిన తీర్పు చారిత్రాత్మకమని సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం అన్నారు. మార్చి 11న ఇచ్చిన ఈ తీర్పుతో క్రీమీలేయర్ విషయంలో ఉన్న అవరోధాలు తొలగి, బీసీ అభ్యర్థుల హక్కులకు గౌరవప్రద పునరుద్ధరణ లభించిందని తెలిపారు. నాటి ప్రధానమంత్రి విశ్వనాథ ప్రతాప్ సింగ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఓబీసీలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమల్లోకి వచ్చాయని ఆయన గుర్తుచేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, 1993లో కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ జారీ చేసిన ఆఫీస్ మెమోరాండం ద్వారా క్రీమీలేయర్ ప్రమాణాలు స్పష్టంగా నిర్దేశించబడ్డాయని తెలిపారు. అయితే 2004లో జారీ చేసిన వివరణ లేఖతో పీఎస్‌యూ, బ్యాంకులు, ప్రైవేట్ రంగ ఉద్యోగుల విషయంలో జీతాన్ని కూడా ఆదాయంగా పరిగణించడం ప్రారంభించడంతో తీవ్రమైన వివక్ష నెలకొందని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు లభించిన సడలింపులు ఇతర రంగాల వారికి దక్కకుండా పోయి, వేలాది మంది బీసీ అభ్యర్థులు రిజర్వేషన్ హక్కులను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అన్యాయంపై అభ్యర్థులు ట్రిబ్యునళ్లు, హైకోర్టులను ఆశ్రయించగా, మద్రాసు, ఢిల్లీ, కేరళ హైకోర్టులు బీసీలకు అనుకూలంగా తీర్పులు ఇచ్చాయని తెలిపారు. అయినప్పటికీ కేంద్రం ఈ అంశాన్ని సుప్రీంకోర్టు వరకు తీసుకెళ్లిందని పేర్కొన్నారు.

తాజా తీర్పులో సుప్రీంకోర్టు క్రీమీలేయర్ నిర్ధారణలో వేర్వేరు ప్రమాణాలను అనుసరించడం వివక్షతగా పేర్కొనడం స్వాగతార్హమని రంగు రాజేశం అన్నారు. ఒకే వర్గానికి చెందిన వ్యక్తుల మధ్య కృత్రిమ అసమానతలు సృష్టించడం రాజ్యాంగ సమానత్వానికి విరుద్ధమని కోర్టు స్పష్టం చేయడం కీలకమని అభిప్రాయపడ్డారు. 1993 ఆఫీస్ మెమోరాండంతో కల్పించిన హక్కులను 2004 వివరణ లేఖ ద్వారా పరిమితం చేయడం చట్టవిరుద్ధమని తేల్చి చెప్పడం ద్వారా బీసీ వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. సంబంధిత అభ్యర్థులను నాన్ క్రీమీలేయర్‌గా పరిగణించి, అవసరమైతే సూపర్ న్యూమరరీ పోస్టులు సృష్టించి ఉద్యోగాలు కల్పించాలని కోర్టు ఆదేశించడం చారిత్రాత్మకమన్నారు.

గత 22 సంవత్సరాలుగా బీసీ నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకున్న ఈ వివరణ లేఖ రద్దు కావడం సంతోషకరమని తెలిపారు. అయితే ఆ లేఖను ఎవరు, ఏ అధికారంతో జారీ చేశారనే విషయంపై స్పష్టత లేకపోవడం అనుమానాలకు తావిస్తోందని విమర్శించారు. ఇంకా "నాట్ ఫౌండ్ సూటబుల్" వంటి నిబంధనల దుర్వినియోగం, లాటరల్ ఎంట్రీ విధానం ద్వారా రిజర్వేషన్లను పక్కన పెట్టే ప్రయత్నాలను ఆయన ఖండించారు. మండల్ కమిషన్ అమలుతో 27 శాతం రిజర్వేషన్లు లభించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీల ప్రతినిధిత్వం ఇంకా తక్కువగానే ఉందని, ఉన్నత స్థాయి పదవుల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉందని తెలిపారు. సుప్రీంకోర్టు తాజా తీర్పు బీసీ వర్గాలకు ఒక పెద్ద ఊరట కలిగించినప్పటికీ, సమగ్ర సామాజిక న్యాయం సాధన కోసం ఇంకా పోరాటం కొనసాగాల్సి ఉందని రంగు రాజేశం స్పష్టం చేశారు.

## అగ్రవర్ణ మహిళలకు ప్రాధాన్యం...
## బీసీ మహిళలకు అన్యాయం - పేరం అలేఖ్య



**మంచిర్యాల, 14, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** దేశంలో మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించకుండా అమలు చేయాలన్న ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకించాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు, హైకోర్టు న్యాయవాది శ్రీమతి పేరం అలేఖ్య కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశ జనాభాలో సుమారు 60 శాతం ఉన్న బీసీ కులాల మహిళలకు న్యాయం చేయకుండా, చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేయడం అన్యాయమని విమర్శించారు. బీసీ మహిళల కోసం ప్రత్యేక కోటా లేకుండా ఈ బిల్లును అమలు చేయడం వల్ల వారు రాజకీయంగా మరింత వెనుకబడే ప్రమాదం ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటోందని ఆమె ఆరోపించారు. గతంలో ఈడబ్ల్యూఎస్ కింద 10 శాతం రిజర్వేషన్ అమలు చేసిన విధానాన్ని ఉదాహరణగా చూపుతూ, బీసీ వర్గాల ప్రయోజనాలు పరిగణలోకి తీసుకోవడం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో కనీసం 33 శాతంలో బీసీ మహిళలకు ప్రత్యేకంగా వాటా కల్పించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన నిర్ణయాన్ని పునర్వి చారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం సీనియర్ నాయకురాలు కుమ్మరి కోడూరి లీలావతి ప్రజాపతి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీసీ మహిళా విభాగం అధ్యక్షురాలు ఫోతు విజయ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ మేధావి అంబేడ్కర్







### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఎప్రిల్ 14, (ప్రజాజ్యోతి) :** భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పంచశీల జెండాను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలు వివక్షకు గురవుతున్న కాలంలో, సమసమాజ స్థాపనే లక్ష్యంగా ఆయన అహర్నిశలు శ్రమించారని గుర్తుచేశారు. చిన్నతనం నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొని, ఉన్నత విద్యను అభ్యసించి, దేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని ప్రశంసించారు.

ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం జయంతి వేడుకల్లో భాగంగా ప్రత్యేకంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కలెక్టర్ అధికారులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, ఎస్సీ సంక్షేమ శాఖాధికారి దయానంద్, సీపీఓ జీవరత్నం, డిఈఓ భోజన్న, వివిధ సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు





**నేరడిగొండ ఏప్రిల్ 14 ప్రజాజ్యోతి :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను కుమారి గ్రామపంచాయతీలో అత్యంత వైభవంగా నిర్వహించారు. సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న ఉప సర్పంచ్ ఆడెపు రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్య క్రమంలో గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**విగ్రహానికి పాలాభిషేకం.. ఘన నివాళులు :** మంగళవారం ఉదయం 8 గంటలకే గ్రామ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి మరియు వార్డు సభ్యులు విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ ఆశయాలను స్మరిస్తూ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

**డప్పు చప్పుళ్లతో భారీ ఊరేగింపు :** అంబేద్కర్ విగ్రహం వద్ద కార్యక్రమం ముగిసిన అనంతరం, డప్పు చప్పుళ్లతో గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. గ్రామ వీధుల గుండా సాగిన ఈ ప్రదర్శన గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకుంది. అక్కడ అంబేద్కర్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అందరూ అంజలి ఘటించారు. ఈ వేడుక కోసం ముందుగానే గ్రామ ప్రముఖులు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, వార్డు సభ్యులు మరియు యువతకు ఆహ్వాన పత్రికలు అందజేసి భాగస్వాములను చేశారు.

**పాల్గొన్న ప్రముఖులు :**

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సెక్రెటరీ అగ్గు రమేష్, పాక్స్ చైర్మన్ మందుల రమేష్,బాలవికాస వాటర్ ప్లాంట్ చైర్మన్ చంద్ర సోంరావ్, చంద్ర విట్టల్, పంచాయతీ సెక్రెటరీ దత్త హరి,మహిళా సంఘం అధ్యక్షురాలు అత్రం నీలా, జెడ్పిహెచ్ఎస్ పాఠశాల చైర్మన్ కీర్తి గౌడ్, వార్డు సభ్యులు, జాదవ్ ఆకాష్, జి సంతోష్, సిడం సంబు, టి బ్రహ్మం, కారోబర్ రాజు, మల్టీ వర్కర్లు గ్రామ పెద్దలు, యువజన సంఘాల సభ్యులు మరియు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**- ముఖ్య అతిథిగా హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**
**- బజార్ హత్నూర్ లో అంబేద్కర్ విగ్రహాన్ని ఎత్తు పెంచి గద్దె (పీఠం) నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేస్తా - ఆడే గజేందర్**
**- దేశానికి సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను అందించిన మహనీయుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్**





**బజార్హత్నూర్ ఏప్రిల్ 14,(ప్రజా జ్యోతి) :** పట్టణ కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా మంగళవారం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

ఆడే గజేందర్ మాట్లాడుతూ, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను అందించిన మహనీయుడని అన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆలోచనలు ప్రతి ఒక్కరూ ఆచరించాలని, విద్య ద్వారా ఎదగాలని యువతకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బజార్ హత్నూర్ మండల అంబేద్కర్ సంఘం నాయకులు,వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి బొగ్గు ఉత్పత్తి వార్షిక లక్ష్యంపై
# 'ప్రజా జ్యోతి'లో ప్రత్యేక కథనం...

**- టార్గెట్ 65 మిలియన్ టన్నులు... వంద మిలియన్ కల దూరమా?**
**- ఏరియాల వారీగా భారీ లక్ష్యాలు... సింగరేణిలో పెరుగుతున్న సందేహాలు**







**మంచిర్యాల, 14, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** సింగరేణి సంస్థ 2026-27 ఆర్థిక సంవత్సరానికి (ఏప్రిల్ 1, 2026 నుంచి మార్చి 31, 2027 వరకు) బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను ఖరారు చేసింది. మొత్తం 65 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయిస్తూ, ఏరియాల వారీగా లక్ష్యాలను నిర్దేశించింది. మంచిర్యాల జిల్లాలోని అతిపెద్ద శ్రీరాంపూర్ ఏరియాకు 64.30 లక్షల టన్నులు, మందమర్రి ఏరియాకు 24.74 లక్షల టన్నులు, బెల్లంపల్లి ఏరియాకు 35.00 లక్షల టన్నులు లక్ష్యంగా పెట్టారు. రామగుండం పరిధిలోని ఆర్‌జి-1 ఏరియాకు 41.40 లక్షల టన్నులు, ఆర్‌జి-2 ఏరియాకు 98.70 లక్షల టన్నులు, ఆర్‌జి-3 ఏరియాకు 39.00 లక్షల టన్నులు నిర్ణయించారు. అదేవిధంగా అడ్రియాల ప్రాజెక్ట్ (ఏపీపీ) కు 12.00 లక్షల టన్నులు, భూపాలపల్లి ఏరియాకు 46.50 లక్షల టన్నులు, కొత్తగూడెం ఏరియాకు 22.50 లక్షల టన్నులు, సత్తుపల్లి ఏరియాకు 134.00 లక్షల టన్నులు, ఇల్లందు ఏరియాకు 36.00 లక్షల టన్నులు, మణుగూరు ఏరియాకు 96.26 లక్షల టన్నులు లక్ష్యంగా నిర్ణయించారు.

ఇలా ఏరియాల వారీగా భారీ లక్ష్యాలు నిర్దేశించినప్పటికీ, మొత్తం లక్ష్యాన్ని 65 మిలియన్ టన్నులకే పరిమితం చేయడం గమనార్హం. గత ఏడాది 72 మిలియన్ టన్నుల లక్ష్యం పెట్టుకుని 60 మిలియన్ టన్నులే సాధించిన సింగరేణి, ఈసారి కేవలం 7 మిలియన్ టన్నుల పెరుగుదలతోనే ముందుకు సాగుతోంది. దీంతో ఒకప్పుడు లక్ష్యంగా పెట్టుకున్న 100 మిలియన్ టన్నుల కల దూరమవుతోందా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

సాధారణంగా ప్రతి ఏడాది మార్చి 15 నాటికి ఉత్పత్తి లక్ష్యాలను ఖరారు చేసే ఆనవాయితీ ఉన్నా, ఈసారి ఏప్రిల్ 10 తర్వాత ప్రకటించడం చర్చనీయాంశమైంది. బొగ్గు డిమాండ్, వర్షాల అంచనా, గత నిల్వలను పరిగణనలోకి తీసుకుని వ్యూహాత్మకంగా ఆలస్యంగా నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే, కీలక ప్రాంతాలైన కొత్తగూడెం, మణుగూరులో లక్ష్యాలను తగ్గించడం గమనార్హం. గడిచిన పదేళ్లలో తొలిసారి ఈ ప్రాంతాల్లో తగ్గింపు నమోదు కావడం, సింగరేణిలో అంతర్గత సమస్యల తీవ్రతను బయటపెడుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. భూసేకరణ, పర్యావరణ సమస్యలు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి.

ఒకప్పుడు ఇప్పుడు కూడా దేశానికి వెలుగులు పంచే సంస్థగా నిలిచిన , నిలుస్తున్న సింగరేణి, 100 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా ప్రకటించుకొని ముందుకు దూసుకెళ్లింది. అయితే గత నాలుగైదు ఏళ్లుగా లక్ష్యసాధనలో వెనుకబడుతూ వస్తోంది. ఈ ఏడాది అనగా 2026,27 కు ప్రస్తుతం 65 మిలియన్ టన్నుల లక్ష్యంతోనే కొనసాగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. మహాభారతంలో కర్ణుడి మరణానికి సవాలక్ష కారణాలు అన్నట్లే, సింగరేణిలో ఉత్పత్తి తగ్గుదలకు కూడా అనేక కారణాలు కనిపిస్తున్నాయి. అండర్‌గ్రౌండ్ గనుల మూతపడడం, ఓపెన్‌కాస్ట్ గనులపై అధిక ఆధారపడటం, నాణ్యమైన బొగ్గు తగ్గిపోవడం, భూసేకరణ సమస్యలు కలిసి ఉత్పత్తిపై ప్రభావం చూపుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఇక రాజకీయ కోణం కూడా చర్చకు వస్తోంది. గత పది ఏళ్ల బి.ఆర్.ఎస్ పాలనలో కానీ, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో కానీ సింగరేణి వ్యవహారాల్లో రాజకీయ జోక్యం పెరిగిందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పాలన మారినా ఉత్పత్తి లక్ష్యాల్లో స్పష్టత లేకపోవడం గమనార్హం. మరోవైపు సింగరేణిలో ఉద్యోగుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోంది. కారుణ్య నియామకాల ద్వారా యువతకు ఉపాధి లభిస్తున్నా, విధులకు హాజరు లోపం, అనుభవజ్ఞుల కొరత, పనితీరు సమస్యలు ఉత్పత్తిపై ప్రభావం చూపుతున్నాయా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఓపెన్‌కాస్ట్ గనుల్లో తక్కువ మంది ఉద్యోగులతో భారీ ఉత్పత్తి లక్ష్యాలు పెట్టడం మరో సవాల్‌గా మారింది. ఒకవైపు ఉత్పత్తి పెరగాల్సి ఉండగా, మరోవైపు ఉపాధి అవకాశాలు తగ్గడం కార్మిక వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది. అండర్‌గ్రౌండ్ గనులు తగ్గిపోవడం సంస్థ సంప్రదాయ బలం తగ్గినట్లే భావిస్తున్నారు. ఇలా అనేక సమస్యల మధ్య సింగరేణి వార్షిక ఉత్పత్తి లక్ష్యంపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. శతాబ్దానికి పైగా అనుభవం ఉన్న ఈ సంస్థ మళ్లీ తన గమ్యాన్ని చేరాలంటే సమష్టి కృషి, స్పష్టమైన ప్రణాళిక, సాంకేతిక అభివృద్ధి అత్యవసరం.

**మొత్తంగా దీని సారాంశం....** ఏరియాల వారీగా భారీ లక్ష్యాలు ఉన్నప్పటికీ, మొత్తం లక్ష్యం 65 మిలియన్ టన్నులకే పరిమితం కావడం సింగరేణిలో పరిస్థితులపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఈ లక్ష్యాన్ని విజయవంతంగా సాధిస్తేనే భవిష్యత్తులో " 100 మిలియన్ టన్నుల లక్ష్యం" కల మళ్లీ సాకారం అవుతుందా లేదా అన్నది తేలనుంది.

## నేడు పంచముఖ ఆలయంలో పంచమ మాసోత్సవం



**ఖానాపూర్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని కొమరం భీమ్ చౌరస్తాలో గల సంకట మోచన కార్యసిద్ధి పంచముఖ ఆలయంలో పూర్వాభద్ర నక్షత్రం పంచవ మాసోత్సవ కార్యక్రమం బుధవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు అల్లాడి వెంకటేశ్వర్లు సభ్యులు తుమ్మలపల్లి లక్ష్మణ్ తోట హనుమంతు సింగ్ ప్రవీణ్ లు తెలిపారు ఉదయం పంచముఖ హనుమాన్ ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి హోమ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఆలయ అర్చకులు తిరునగరి నందకిషోర్ ఆచార్యులు వేద పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మల ఆధ్వర్యంలో జరుగుతాయి అన్నారు మధ్యాహ్నం అన్నదానం ఉంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని పంచముఖ హనుమాన్ కరుణాకటాక్షాలు పొందాలని ప్రకటనలో కోరుతున్నాను.

## భూకబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి





**జన్నారం, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి) :** తమ భూమిని కబ్జా చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ భూయజమాని అనుముల వేణుమాధవ్ కోరారు.తన భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ బక్కయ్యకు,పొనకల్ పంచాయతీ కార్యదర్శి రాహుల్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోనకల్ శివారు లోని సర్వే నెంబరు 363 లోని మా యొక్క స్వంత పట్టా కలిగిన భూమిలోకీ పక్కన గల సర్వే నెంబర్ 358 లో పట్టా కలిగిన వ్యక్తులు మా సర్వే నెంబరు లోని భూమిని కబ్బా చేసి వారి భూమి తో పాటు మా భూమి ని కూడా చదును చేసి మొరం పోసారని అన్నారు. రెండు సర్వే నెంబరుల మధ్య హద్దులను నిర్ణయించాలని,భూకబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

## అట్టడుగు వర్గాల అభివృద్ధికి అంకితమైన మహనీయుడు
# డా. బి.ఆర్ అంబేద్కర్

### - ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు
### - మంచిర్యాల ఐబీ చౌరస్తాలో ఘనంగా 135వ జయంతి వేడుకలు



**మంచిర్యాల, 14, ఏప్రిల్ (జయ జ్యోతి) :** సమాజంలో ఉన్న అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంచిర్యాల నియోజకవర్గంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల ఐబీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పాల్గొని, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ ఆయన సేవలను కొనియాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సామాజిక న్యాయం, అవకాశాల సమానత్వం కల్పించిందని అన్నారు. "అంబేద్కర్ చూపిన మార్గం అణగారిన వర్గాల అభ్యున్నతికి దిక్సూచి. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి" అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రజలు, నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు. చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలలతో అందంగా అలంకరించారు. విగ్రహం చుట్టూ కూడా పుష్పాలంకరణ చేసి ఆవరణను ఆధ్యాత్మిక వాతావరణంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అంబేద్కర్ సంఘ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## భారతదేశ ప్రజల జీవితాల్లో. వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్

- మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు
- ఘనంగా 135 వ జయంతి వేడుకలు

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) భారతదేశంలో ప్రజలందరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారంటే.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే, ప్రజలందరూ భిన్నత్వంలో కూడా ఏకత్వం మై జీవిస్తున్నారని మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు



స్పష్టం చేశారు. మంగళవారం అచ్చంపేట మున్సిపాలిటీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబాసాహెబ్ 135వ జయంతి సందర్భంగా కౌన్సిల్ సభ్యులతో కలిసి ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదు సబ్బండ



కులాల చెందిన నాయకుడని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా బాబా సాహెబ్ అంబేద్కర్ సూచించిన విధంగా బోధించు, సమీకరించు, పోరాడు అన్న బాబాసాహెబ్ నినాదాన్ని మనం పూర్తిగా తీసుకొని జీవనం కొనసాగించాలని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు గౌరీ శంకర్, మన్ను పటేల్, అంతటి శివ, తగరం శీను, కో ఆప్షన్ నెంబర్ అచ్చంపేట కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి ఖాదర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహ సంబంధాలను పెంపొంది స్తాయి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి ప్రతినిధి): క్రీడలు శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండేందుకే కాక అందరిలో స్నేహ సంబంధాలను పెంపొందించడానికి దోహదపడతాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ఎస్జిటియు(సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్)జోగులాంబ గద్వాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల






5వ,తేదీ నుంచి 14వ,తేదీ వరకు గద్వాల ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన టిపిఎల్ (టీచర్స్ ప్రీమియం లీగ్) క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేతలకు మంగళవారం నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఉపాధ్యాయులు మొదటిసారి ఈ క్రీడల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని,తాము నేర్చుకున్న క్రీడా నైపుణ్యాలను తమ పాఠశాలలోని విద్యార్థులకు నేర్పించాలని సూచించారు.200 మంది క్రీడాకారులకు 12 టీములుగా క్రికెట్ మ్యాచ్ లను సమర్థవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.అనంతరం క్రికెట్ పోటీల విజేతగా నిలిచిన గట్టు గేమర్స్ జట్టుకు రూ.20 వేల చెక్కు,రన్నర్స్ గా నిలిచిన గద్వాల గ్లాడియేటర్స్ జట్టుకు రూ.15 వేల చెక్కు తో పాటు పతకాలు,ట్రోఫీలను కలెక్టర్ అందజేశారు.వివిధ విభాగాల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులకు కూడా బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఈవో విజయలక్ష్మి ,ఇన్చార్జి డి వై ఎస్ ఓ రామలింగేశ్వర్ గౌడ్,వివిధ మండలాల విద్యాధికారులు,ఇతర అధికారులు,ఎస్జిటియు నేతలు,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలతో అణగారిన వర్గాల అభ్యున్నతి:ఎంపీ మల్లు రవి

గద్వాల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి ప్రతినిధి): భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగంలో అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా విద్య,ఉద్యోగాలు, రాజకీయాల్లో వారికి ప్రాధాన్యత లభించిందని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి పేర్కొన్నారు.అంబేద్కర్ 135వ,జయంతిని పురస్కరించుకుని మంగళవారం గద్వాల అంబేద్కర్ చౌరస్తాలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ, ప్రజలు రాజ్యాంగాన్ని సులభంగా అర్థం చేసుకునేందుకు "భారత రాజ్యాంగం ముఖ్యాంశాలు" పేరుతో 30 వేల పుస్తకాలు ముద్రింపజేసినట్లు తెలిపారు.రిజర్వేషన్ల వల్ల అనేక మంది అణగారిన వర్గాల ప్రజలు ఉన్నత స్థానాలకు ఎదిగారని పేర్కొన్నారు. జిల్లాలో అభివృద్ధి పనులతో పాటు రైల్వే లైన్,ఈఎస్ఐ ఆసుపత్రి,అంబేద్కర్ కళాభవన్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ, అంబేద్కర్ సమానత్వం,స్వేచ్ఛ కోసం జీవితాంతం కృషి చేశారని తెలిపారు.ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ,రాజ్యాంగం ప్రతి పౌరుడికి రక్షణ కల్పించే శక్తివంతమైన పత్రంగా నిలిచిందన్నారు.అనంతరం రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించి,ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.



## మహనీయుడి ఆశయ సాధన బాటలోని మఖ్తల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం

-కుల,మత, వర్గ బేధాలు లేకుండా సామూహిక సహపంక్తి భోజనం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి): అంబేద్కర్ సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, మహిళా సాధికారతకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని,ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకుంటూ అభివృద్ధి పథంలో సాగాలని మఖ్తల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పిలుపునిచ్చారు. మంగళవారం భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కర్రెమ్ కురుమయ్య అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య మరియు మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతుతో పాటు వివిధ రాజకీయ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గురుకుల విద్యాలయాల్లో చదువుతున్నటువంటి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ వర్గా విద్యార్థిని విద్యార్థులకు విద్యలో రాణిస్తూనే క్రీడల్లో అద్భుత ప్రదర్శనతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించిన విద్యార్థులకు సీల్డ్, అంబేద్కర్ జీవిత చరిత్రకు సంబంధించినటువంటి సాహిత్య పుస్తకాన్ని అంధించి శాలువతో సన్మానించారు. అదేవిధంగా ఎస్సీ,బీసీ వసతిగృహాల విద్యార్థి విద్యార్థులకు అంబేద్కర్ సాహిత్యాన్ని శాలువాతో సీల్డ్ తో సన్మానించడం జరిగింది. అనంతరం సామూహిక సహపంక్తి భోజనం కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజలందరికీ భోజనం చేశారు. ఈ సందర్భంగా చిట్టెం రాంమోహన్ రెడ్డి, బి.కొండయ్య,రిటైర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ రాముతో పాటు పలువురు మాట్లాడుతూ ఏప్రిల్ మాసం మహనీయుల మాసం అని మహాత్మా జ్యోతిరావు పూలే,అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ సమాజ ఉద్ధరనకు పాటు పడ్డారు. అంబేద్కర్ జ్ఞానికి ప్రతీకగా సింబల్ ఆఫ్ నాలెడ్జ్ గా విశ్వంతరంగా వెలుగొందాడు అని అలాంటి గొప్ప దార్శనికుడు అంబేద్కర్ అని సామాజిక వివక్షతలు నిర్మూలించడంతోపాటుగా విద్యా పరంగా వెనుకబడిన వర్గాలకు హక్కులు కల్పించి సామాజిక చైతన్యానికి పునాదులు వేసిన గొప్ప దార్శనిక విజ్ఞాన రాసి అని కీర్తించారు. బరోడా మహారాజు శాయాజీరావ్ గైక్వాడ్ ఇచ్చిన 25 రూపాయల విద్యార్థి వేతనంతో 1912లో బి.ఏ. పరీక్షల్లో ఉత్తీర్ణుడయ్యాడు. పట్టభద్రుడైన వెంటనే బరోడా సంస్థానంలో ఉద్యోగం లభించింది. కాని పైచదువులు చదవాలన్న పట్టుదల వల్ల ఉద్యోగంలో చేరలేదని,అలాంటి పట్టుదలని మీ విద్యార్థి తరానికి ఉండాల్సిన చారిత్రక అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రాజ్యాంగం వాటి ఫలాలు పొందాలన్నా ఓటు వజ్రాయుధంగా అవినీతి పరులకు ఓటు వేయకుండా న్యాయం ధర్మం వంటి విలువలు కలిగిన వ్యక్తులకు ఓటు వేసే శక్తి అంబేద్కర్ కల్పించారని పేర్కొన్నారు. రాజ్యాంగం యొక్క కృషి ద్వారానే మహిళలకు హిందుకోడ్ బిల్లు ద్వారా చట్టసభలలో సముచిత స్థానంతో పాటు మహిళా సాధికారత మరియు చట్టసభలలో మహిళలు రాణిస్తున్నారని అభిప్రాయపడ్డారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ కుల,మత, వర్గ బేధాలు లేకుండా ప్రజలందరూ ఒకే చోట కూర్చుని కలిసి భోజనం చేస్తే అది ఐక్యతకు, సమానత్వానికి, బంధుత్వానికి మరియు సాంఘికీకరణకు ప్రతీకగా నిలుస్తుందన్న ఉద్దేశంతో గత రెండు సంవత్సరాలుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున సామూహిక సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇది ఒక సాంప్రదాయంగా కొనసాగాలన్న ఉద్దేశం అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి తమ పేదరికం జయించాలని ఏ సందర్భంలో అయిన అంబేద్కర్ యువజన సంఘం వెన్నుదన్నుగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గము ఉపాధ్యక్షులు జుట్ల ఆనంద్, రామానంద, సహాయ కార్యదర్శిలు డోగి గణేష్, కర్రెం రాము,కోశాధికారి కుమార్ విభిషన్, మక్తల్ పురపాలక చైర్ పర్సన్ శ్రీమతి వాకిటి మానస మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరసింహ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు జుట్ల చిన్న హనుమంత,మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ అన్వర్ ,మన్నన్,సాధిక్ బాయ్,శివ రెడ్డి,గాళ్ రెడ్డి,బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు జుట్ల శంకర్,బిఆర్ఎస్ యువనేత జుట్ల సాగర్, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు జె.నర్సిములు, హెచ్ పి గ్యాస్ మేనేజింగ్ డైరెక్టర్ మక్తల్ పురపాలక కౌన్సిలర్లు పికే నరసింహ,కో ఆప్షన్ మెంబెర్ లక్ష్మన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కట్ట సురేష్ గుప్తా మాజీ ఉప సర్పంచ్,వాకిటి శ్యాము, బోయ వెంకటేష్ మార్కెట్ డైరెక్టర్ వాకిటి ఆంజనేయులు, జనసేన పార్టీ బాధ్యులు మణికంఠ గౌడ్ ,వివిధ రాజకీయ పార్టీ ప్రముఖులు, ప్రజాసంఘాల నాయకులు భుట్టో,భగవంతు విద్యార్థి సంఘాల నాయకులు భాస్కర్, ఎంఐఎం పార్టీ జంషేర్ అలీ, అడ్వకేట్ ఆడెం శ్రీనివాసులు, వివిధ సామాజిక కులాల వర్గ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## స్వేచ్ఛ స్వాతంత్రం అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- జనసేన పార్టీ మఖ్తల్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి): స్వేచ్ఛ,సమానత్వం,సామాజిక న్యాయం కోసం పరితపించిన బాబాసాహెబ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన నేటి యువతరాన్ని జనసేన పార్టీ తెలంగాణ యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ కోరారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో జనసేన పార్టీ తెలంగాణ యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ పార్టీ కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ తెలంగాణ యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ సమాజంలో అంటరానితనం,బానిసత్వం, అస్పృశ్యతల నిర్మూలనకు, వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే



దక్కుతుందని అన్నారు. నవభారత నిర్మాణంలో అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైందన్నారు. అందరూ సమానంగా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు, రిజర్వేషన్లు, అన్ని వెనుకబడిన వర్గాలకు సమానత్వం రావడానికి ముఖ్య కారణం అంబేద్కర్ పోరాటమే అని అన్నారు. ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ నేటి యువతరం రాజకీయాల్లోకి రావాలని అన్నగారిన వర్గాలు అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో జనసేన పార్టీ ముందుకు వెళుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మఖ్తల్ నియోజకవర్గ నాయకులు రామన్ గౌడ్,బాదేపల్లి నరేష్ గౌడ్, గ ణేష్, పి. న ర్సిములు, జే. త మ్మప్ప, బి. మ ల్లేష్, ఎ ం. గ ణేష్, జి. తాయ ప్ప, వెంక టేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి : డా. చిన్నారెడ్డి

- ఆశయ సాధనకు విద్యే మార్గం : శివసేన రెడ్డి
- క్రమశిక్షణ, ఉన్నత చదువులతో విజయం సాధ్యం : కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి డా. జి. చిన్నారెడ్డి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కే. శివసేన రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ విద్య ద్వారానే అస్పృశ్యతను నిర్మూలించవచ్చని అంబేద్కర్ నమ్మారని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని పేర్కొన్నారు. శివసేన రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనకు విద్యార్థులు కృషి చేయాలని, ఆయన జీవితాన్ని



ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ క్రమశిక్షణ, ఉన్నత చదువులతో జీవితంలో విజయాలు సాధించవచ్చని తెలిపారు. మహిళా విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, సమాజ సేవ కూడా ముఖ్యమని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ/ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులను సత్కరించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నివాళులు, రోడ్డు భద్రత ప్రతిజ్ఞ
- అంబేద్కర్ కూడలి నుంచి జిల్లా పోలీస్ కార్యాలయం వరకు కార్యక్రమాలు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి బ్యూరో ) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలో మరియు జిల్లా అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమంలో భాగంగా "అరైవ్ అలైవ్ " నినాదంతో అధికారులు, ప్రజల చేత రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి జిల్లా తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకోవడంతో పాటు వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని అన్నారు. ముఖ్యంగా పోలీస్ శాఖలో ప్రతి ఒక్కరూ రాజ్యాంగబద్ధంగా నడుచుకుంటూ






పోలీస్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి జిల్లా ఎస్పీ దరావత్ జానకి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, మేయర్ గుమ్మాల మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డిటిఒ రఘు కుమార్, టౌన్ ఇన్స్పెక్టర్ యేజాజుద్దీన్ తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ప్రజా ప్రతినిధులు, పోలీస్ పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీ జానకి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి దిశానిర్దేశం చేసే సమగ్ర రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఆయన రూపొందించిన రాజ్యాంగం ద్వారా ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం మరియు ప్రాథమిక హక్కులు లభించాయని వివరించారు. అంబేద్కర్ అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక సమానత్వం, మహిళల సాధికారత కోసం జీవితాంతం కృషి చేసిన విశ్వమానవుడని "చట్టం ముందు అందరూ సమానమే" అనే సూత్రాన్ని పాటించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు నిబద్ధతతో, పారదర్శకంగా వ్యవహరించి ప్రజలకు చేరువవుతూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని, అప్పుడు మాత్రమే అంబేద్కర్ ఆశయాలు సాకారం అవుతాయని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీసీఆర్బీ డీఎస్పీ రమణా రెడ్డి, ఎస్బీ ఇన్స్పెక్టర్ మోతిరాం, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్, అశోక్ కుమార్, ఆర్ఎస్ఐలు మరియు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సహపంక్తి భోజనంతో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

- డీసీసీ కార్యాలయంలో నేతల సమక్షంలో నిర్వహణ

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సహపంక్తి భోజనం (న్యాయ భోజ్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే






యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మేయర్ గుమ్మాల మమత, డిప్యూటీ మేయర్ ఎం. సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అన్ని వర్గాల ప్రజలతో కలిసి సహపంక్తి భోజనం చేసి సామాజిక సమానత్వాన్ని చాటారు.

అంతకుముందు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ సర్వతోముఖ అభివృద్ధికి అంబేద్కర్ చేసిన సేవలు అమోఘమని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో పయనించినప్పుడే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, నాయకులు చంద్రకుమార్ గౌడ్, వినోద్ కుమార్, జహీర్ అఖ్తర్, సీజే బెనహర్, బుద్ధారం సుధాకర్ రెడ్డి, సిరాజ్ ఖాద్రీ, లింగంనాయక్, గోనెల శ్రీనివాసులు, పరమేష్, సీబీ శ్రీపూజిత, ఉమేర్ కొత్వాల్, పీర్ సాధిక్, సుభాష్ ఖత్రి, అలీం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎంఎ-1 వ్యాధితో 5 నెలల చిన్నారి ప్రాణపోరాటం16 కోట్లు అవసరం పరుమల గ్రామ తల్లిదండ్రుల ఆవేదన

-గద్వాల జిల్లా కలెక్టర్ మీరే మమ్మల్ని ఆదుకోండి

గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 14: జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం పరిధిలోని పరుమల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందినది రమేష్–మౌనిక లకు పుట్టిన 5 నెలల చిన్నారి ప్రాణాల కోసం పోరాడుతోంది.ఈ చిన్నారి అత్యంత అరుదైన స్పైనల్ మస్కులర్ ఆ ట్రోఫీ టైప్-1 (ఎస్ఎంఏ-1) అనే ప్రమాదకర వ్యాధితో బాధపడుతోంది.ఈ వ్యాధి వల్ల చిన్నారి శరీరంలోని కండరాలు రోజురోజుకూ బలహీనపడుతూ, జీవితం ప్రమాదంలో పడుతోంది.చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన ప్రత్యేకమైన ఇంజెక్షన్ చికిత్సకు సుమారు ₹16 కోట్లు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు.

సాధారణ కుటుంబానికి చెందిన రమేష్–మౌనిక దంపతులు ఈ భారీ మొత్తాన్ని సమకూర్చడం కష్టసాధ్యమైపోవడంతో గద్వాల జిల్లా కలెక్టర్ మీ ద్వారా సీఎంకు తెలపాలని కోరుకుంటు మరియు దాతలు,ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు మరియు మంచి మనసున్న వారందరూ ముందుకు వచ్చి సహాయం చేయాలని చిన్నారి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

"మా బిడ్డను కాపాడండి మీ చిన్న సహాయం మా చిన్నారికి జీవం ఇస్తుంది అంటూ తల్లిదండ్రులు కన్నీటిపర్యంతమవుతున్నారుగ్రామస్థులు కూడా చిన్నారి చికిత్స కోసం సహాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.మా ఫోన్ పే నెంబర్ 8985801524. ఈ నెంబర్ కి ఎవరైనా ఫోన్ చేసి గాని మాతో మాట్లాడి సాయం చేయొచ్చు.






## అంబేద్కర్ ఆశయ సాధనే ధ్యేయం

డిసిసి అధ్యక్షులు, కుడా ఛైర్మన్ ఇనగాల



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14, (ప్రజా జ్యోతి) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు హనుమకొండలో ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ ఛాహత్ బాజ్ పేయి అధ్యక్షతన పబ్లిక్ గార్డెన్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన కల్పించిన హక్కుల వల్లే నేడు సమాజంలో సమానత్వం సాధ్యమవుతోందని కొనియాడారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడవడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, రాష్ట్ర ఆర్థిక సంఘం ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, పలువురు కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సాయిపేట గ్రామంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహణ



**ధర్మసాగర్, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి) :** ధర్మసాగర్ మండలం సాయిపేట గ్రామంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ లక్ష్మీ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై రమాదేవి, ఉపసర్పంచ్ జోగల రాజేందర్, వార్డు సభ్యులు కుమార్, రాజు, ప్రకాష్, రమాదేవి, కల్పన, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎంఆర్పీఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీ నాగరాజు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ గారు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. అంబేద్కర్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ గారికి నివాళులు అర్పించారు.

## బిఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డా:బి ఆర్ అంబేత్కర్ జయంతి వేడుకలు



**నర్సంపేట ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** నవ భారత నిర్మాత సమసమాజ స్వాప్నికుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించిన పట్టణ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, నియోజక వర్గ కోఆర్డినేటర్, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, యూత్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, పట్టణ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డా:బి ఆర్ అంబేత్కర్ జయంతి వేడుకలు



**నర్సంపేట ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** నవ భారత నిర్మాత సమసమాజ స్వాప్నికుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించిన పట్టణ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు,జిల్లా నాయకులు, నియోజక వర్గ కోఆర్డినేటర్,బిఆర్టియు జిల్లా అధ్యక్షులు,కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,వార్డు అధ్యక్షులు, యూత్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు,పట్టణ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### ఘనంగా దేవాదాయ ధర్మాదాయ శాఖలో

# అంబేద్కర్ జయంతి వేడుకలు



**రాజ్యాంగ పరిరక్షకుడిగా అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం : డి,సి రామల సునీత**

**హనుమకొండ, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ జోన్ ఉప కమిషనర్ కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఉప కమిషనర్ రాముల సునీత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేడారం సమ్మక్క-సారలమ్మ దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వీరస్వామి, తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ, భద్రకాళి వేద పాఠశాల అధ్యాపకులు తాతాభట్ల నరసింహమూర్తి శర్మ, తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తనుగుల రత్నాకర్,వేద విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాముల సునీత మాట్లాడుతూ, అంబేద్కర్ కేంద్ర న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ రచయితగా ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి సమాజానికి రాజ్యాంగ పరిరక్షణను అందించారని తెలిపారు. గంగు ఉపేందర్ శర్మ మాట్లాడుతూ, దేశంలోని కోట్లాది ప్రజలకు అంబేద్కర్ రాజ్యాంగం రక్షణ కవచంగా నిలిచిందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు సహా అన్ని వర్గాల ప్రజలు రాజ్యాంగ హక్కులతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. అంబేద్కర్ ఆలోచనలను వక్రీకరించే ప్రయత్నాలు సమాజానికి హానికరమని హెచ్చరించారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వీరస్వామి మాట్లాడుతూ, అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ విధానం ద్వారా అణగారిన వర్గాలు విద్య, ఉద్యోగాలలో అభివృద్ధి సాధించాయని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కూడా రాజ్యాంగ పరిరక్షణలోనే ఏర్పడిందని అన్నారు. ఈ సందర్భంగా వేలేరు మండలం గట్టు మల్లన్న దేవాలయంలో నైట్ వాచ్‌మన్‌గా పనిచేసిన బొజ్జ యాదగిరి మరణించడంతో, ఆయన కుమారుడు బొజ్జ అభినయ్‌కు కారుణ్య నియామకం కింద జూనియర్ అసిస్టెంట్‌గా నియామక పత్రాన్ని ఉప కమిషనర్ రామల సునీత అందజేశారు.

## ధర్మసాగర్‌లో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహణ



**ధర్మసాగర్, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి) :** ధర్మసాగర్ మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గంగారపు శ్రీనివాస్ మాదిగ (ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు), ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి, మాచర్ల జ్యోతి ఏలియా గ్రామ సర్పంచ్ తదితరులు హాజరై అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంగారపు శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగ రచన సమయంలో మహిళల హక్కుల కోసం హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టారని తెలిపారు. మహిళలకు సమాన హక్కులు, ఆస్తి హక్కు, కులాంతర వివాహ హక్కు, విడాకుల హక్కు, దత్తత హక్కులు కల్పించాలనే లక్ష్యంతో ఆయన పోరాడినట్టు పేర్కొన్నారు. అయితే ఆ బిల్లుకు వ్యతిరేకత వ్యక్తమవడంతో అంబేద్కర్ గారు తన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసినట్టు గుర్తుచేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై ఆయన చేసిన పోరాటం అపారమని కొనియాడారు. కులవివక్ష నిర్మూలన కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలను సమాజంలో నెలకొల్పాలని పిలుపునిచ్చారు. యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ గారికి ఘన నివాళులు అర్పించారు.

### జనావాసాల మధ్య డాంబర్ బాంబ్..

# గిరిజన తండాలో కాలుష్య కుంభకోణం..?

- నర్రెంగ తండాలో రహస్యంగా ప్లాంట్ ఏర్పాటు.. అనుమతులపై గందరగోళం..!
- గ్రామస్థుల ఆరోగ్యంతో ఆట.. ఎవరి అండతో ఈ అక్రమం..?
- అధికారులు మౌనం.. రాజకీయ అండదండలేనా కారణం..?





**పర్వతగిరి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ముంజాలకుంట గ్రామపంచాయతీ పరిధిలోని నర్రెంగ తండాలో ఏర్పాటు చేసిన డాంబర్ ప్లాంట్ వివాదాస్పదంగా మారింది. జనావాసాల మధ్యలోనే ప్లాంట్ ఏర్పాటు కావడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి గ్రామపంచాయతీ, రెవెన్యూ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి వంటి విభాగాల అనుమతులు ఉన్నాయా లేదా అన్న విషయంపై స్పష్టత లేకపోవడం గందరగోళానికి దారి తీస్తోంది. అనుమతులు లేకుండానే ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. డాంబర్ ప్లాంట్ వల్ల వాయు కాలుష్యం, దుమ్ము, దుర్వాసనలతో ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. గిరిజన తండాల్లో ఇలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేయడం సరైంది కాదని వారు అభిప్రాయపడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించకుండా ఉండటం, రాజకీయ అండదండలతో ప్లాంట్ నిర్వహణ జరుగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్లాంట్ ఏర్పాటు జరిగిందని, దీనిపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు. డాంబర్ ప్లాంట్ ఏర్పాటుపై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు, తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ప్లాంట్ ఏర్పాటు చేశారని మండిపడ్డారు. ప్లాంట్ వద్దకు వెళ్లి యాజమాన్యాన్ని ప్రశ్నించగా వారు సరైన సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా స్థానికుడు వినీత్ నాయక్ మాట్లాడుతూ, జనావాసాల మధ్యలో ఇలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేయడం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని విమర్శించారు. వెంటనే ప్లాంట్‌ను తొలగించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## గురిజాలలో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

### – బిఆర్ఎస్ పార్టీ డిమాండ్



**నర్సంపేట ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట గురిజాల బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మక్కలు ఆరబోసిన రైతుల కల్లాల దగ్గరికి వెళ్లి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్చార్జి మోటూరి రవి మాట్లాడుతూ గురిజాలలో గతంలో పి.ఎ.సి.ఎస్ ఆధ్వర్యంలో కే.సీ.ఆర్ ప్రభుత్వంలో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి గురిజాల తో పాటు సొసైటీలు పరిధిలో ఉన్న అన్ని గ్రామాల రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మక్కలు ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను గత కేసీఆర్ ప్రభుత్వం ఆదుకున్నదని అన్నారు. ఇప్పుడు గురిజాల సొసైటీ పరిధిలోని గ్రామాలలో రైతులు చాలామంది మక్కలు సాగు చేశారని కొనుగోలు కేంద్రం లేక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి గురజాల సొసైటీ పరిధిలో మక్కలు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్నపెల్లి నరసింగం,మాజీ ఎం.పీ.టీ.సీలు గడ్డం కొమురయ్య,బండారి రమేష్,మండల నాయకులు బండారి చిన్న వెంకటేశ్వర్లు,రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ అన్న రాజమల్లు,మండల నాయకులు సంగం మహేందర్,మండల పార్టీ ఉపాధ్యక్షుడు అల్లి రవి,గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు మంచిక దేవేందర్,మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంఘం శ్రీకాంత్,మాజీ వార్డు సభ్యులు పత్రి కుమారస్వామి,కొమ్మ రవి,కొక్కు రామరాజు,పత్రి అశోక్,పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ నామాల సోమయ్య,కురుమ సంఘం మాజీ అధ్యక్షుడు ద్యాక శ్రీనివాస్,సీనియర్ నాయకులు ఎడ రమేష్,యశోద నర్సింగం,ఆకుల అశోక్,పోశాల బిక్షపతి,యశోద హరీష్,గర్నెపెల్లి వెంకటేశ్వర్లు,మర్ద కుమారస్వామి,పెద్దారపు కుమారస్వామి,పెద్దారపు వీరస్వామి,కుమ్మరికుంట్ల చంద్రమౌళి,ఆరెపల్లి రాజు,సిరపురపు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నడికూడ ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ జయంతి



**పరకాల, ఏప్రిల్14, (ప్రజా జ్యోతి) :** నడికూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ. ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించిన నడికూడ ఎంపీడీవో రామ రామకృష్ణ. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ మల్హల్ రావు,ఉప సర్పంచ్ సంపత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోల్కొండ సదానందం, నడికూడ గ్రామ వార్డు సభ్యులు దుప్పటి సదానందం, ఐలయ్య, మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,ఈర్ల చిన్ని, క్రిస్టాఫర్, నీరటి రాములు, సమ్మయ్య, యుగంధర్,పల్లె రాములు,కార్యాలయ సిబ్బంది ప్రవీణ్ గోవిందు నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### హైటెక్ కంప్యూటర్

## ప్రథమ వార్షికోత్సవం

– మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్




**పరకాల, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణం లోని ప్రముఖ కంప్యూటర్ కోచింగ్ సెంటర్ అయినా హైటెక్స్ కంప్యూటర్ ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా హైటెక్ కంప్యూటర్స్ నిర్వహకులు కేశబోయిన అజయ్ మరియు బండి ప్రవీణ్ణ ఆహ్వానం మేరకు వార్షికోత్సవ వేడుకలో పాల్గొని కేక్ కట్ చేసిన మున్సిపల్ చైర్మన్ పావు శెట్టి సునీల్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఏ ఉద్యోగం కావాలన్నా కంప్యూటర్ విద్య కీలకం అన్నారు. సామాన్యులకు నాణ్యమైన కంప్యూటర్ విద్యను అందించి ఉపాధి అవకాశాలు పొందే విధంగా తయారు చేయాలని చెప్పి, టైలరింగ్ లో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ కొయ్యడ శ్రీనివాస్,బండి శ్రీధర్, సుధమల్ల రమేష్,గూడెల్లి సదన్న,అల్లె దశరథం,పసుల లావణ్య-రమేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో సోద



**పరకాల, ఏప్రిల్ 14, (ప్రజా జ్యోతి) :** భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం రోజు పరకాల సి ఎస్ ఐ చర్చి దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నినాదాలు చేసి అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ. ఈ కార్యక్రమంలో కట్కూరి దేవేందర్ రెడ్డి మడికొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**నర్సంపేట ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ కమిషనర్ కాటం భాస్కర్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల శ్రేయస్ కోసం దేశాభివృద్ధి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్, మున్సిపల్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్యు వ్యవస్థాపకులు జార్జి రెడ్డి స్ఫూర్తితో విద్యా కాషాయకరణకు వ్యతిరేకంగా పోరాడుదాం

**పిడిఎస్యు వ్యవస్థాపకులు జార్జిరెడ్డి 54వ వర్ధంతి**



**నర్సంపేట ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట డివిజన్ కార్యవర్గం రేవంత్ ఆధ్వర్యంలో పిడిఎస్యు వ్యవస్థాపకులు జర్జ్ రెడ్డి 54 వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా అధ్యక్షులు కొమ్ముక రవి హాజరై జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ పిడిఎస్యు ఫౌండర్, ఉస్మానియా అరుణతార జార్జ్ రెడ్డి భారతదేశ విద్యార్థి ఉద్యమాల చరిత్రలో చెరగని ముద్ర జార్జిరెడ్డి. సమా సమాజ స్థాపనకై, శాస్త్రీయ విద్యా సాధనకై లక్ష్యంగా విప్లవ పోరాట మార్గాన్ని ఎంచుకొని పెత్తందరి,భూస్వామ్య వ్యవస్థలను పెకిలించి ధైర్యశాలి గొప్ప పోరాటయోధుడు జార్జిరెడ్డి అని కొనియాడారు. 70వ దశకంలో ఉస్మానియా యూని వర్సిటీలో కులమతల పేరుతో దాడులు చేస్తూ, మరి ముఖ్యంగా మహిళలపై అత్యాచారాలు చేస్తూ అరాచకత్వానికి తెర లేపుతున్న తరుణంలో, జార్జ్ ఉస్మానియాలోకి విద్యార్థిగా ప్రవేశం పొంది అకాడ మీకి అకాడమిక్స్‌లో అగ్రమింగ నిలుస్తూ, మరోవైపు ఇంతటి అరాచకాలను చూస్తూ సాహించలేక, బాధిత వర్గానికి అండగా ఉంటూ దాడులకు, గురైన అం దరికీ బాసటగా నిలబడుతూ, భరోసాను ఇస్తూ, వారిలో పోరాట చైతన్యాన్ని నింపుతూ మనువాదుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించినా ధైర్యశాలి మన జార్జ్ సమస్యలను విని వాటిని పరిష్కార మార్గాలను వెతికి సందర్భంలో మొదటిగా ప్రతి ఒక్కరూ చేయాల్సినది ఆధ్యానం, ఆ తరవాత అనివార్యమని సంబోధిం చిన బుద్ధి జీవి జార్జి, విద్యార్థుల, బాధితుల, పేదల అణచివేయబడిన వర్గాలను దృష్టిలో పెట్టుకొని వారిలో భయాన్ని తొలగించి, పోరాట పటిమను నింపే క్రమంలో, జీ నా హైతో మరనాసికో కదం కదం పర్ లాడ్నా సికో'అనే నినా దాన్ని ఇస్తూ నిత్య చైతన్య పోరాటా మార్గాన్ని వేసిన విప్లవ పోరాట యోధుడు జార్జ్. కేవలం విద్యార్థులకే పరిమితం కాకుండా కార్మిక కర్షకులకు దగ్గరే వారి సమస్యలను వింటూ వాటిని పరిష్కారం చూపుతూ సాధారణజీవితం గడిపిన వాడు జార్జి. ఇంతటి మహోన్నత పోరాటా చరిత్ర కలిగిన జార్జి ఏప్రిల్ 14 నేటికి అమరుడై 54 సంవత్సరాల కావస్తున్న సందర్భంలో జార్జి వర్ధంతి స్ఫూర్తిని ఎత్తుపట్టి నేడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానాన్ని పేరుతో విద్యార్థుల మెదడులో ఆశాస్త్రమైన భావాలను నాటుతో, భారతదేశాన్ని తీరోగ మార్గం ప్రయాణింప చేసే ఈ దుశ్చర్యను ఆపేంతవరకు విద్యార్థులందరూ పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు, జార్జ్ కలలుగన్న సమసమాజ స్థాపన, శాస్త్ర విద్యా సాధనకై లక్ష్యంగా సాగే పోరాటాలలో భాగస్వామ్యం కావాల్సిన బాధ్యత ఎంతైనా విద్యార్థులపై నేటి సమాజంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు భరత్ ప్రశాంత్ నాగరాజు సాయి చరణ్ కిట్టు స్వాత్విక్ విజయ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# యరగండ్లపల్లిలో చలివేంద్రంను ప్రారంభించిన సర్పంచ్

## వేసవిలో ప్రజల దాహంను తీరుస్తున్న సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్

మర్రిగూడ,ఏప్రిల్ (ప్రజాజ్యోతి): ఎండలు మండిపోతున్న ప్రస్తుత వేసవి కాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న దాహార్తిని ముందుగానే గుర్తించి, యరుగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్, గ్రామంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల, సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.



సమాజ సేవలో ఎప్పుడూ ముందుండే సర్పంచ్, బాటసారులు, గ్రామ ప్రజల సౌకర్యార్థం, ఈ చలివేంద్రాన్ని ప్రారంభించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ వేసవి ఎండల్లో అల్లాడిపోయే ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు ఈ చలివేంద్రం ఒక వరప్రసాదమని, ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించే సర్పంచ్ సంతోష్ యాదవ్, చొరవ నిజంగా కొనియాడదగినదని గ్రామస్థులు కొనియాడుతున్నారు.మాజీ మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్ తో కలిసి ఆయన చలివేంద్రాన్ని ప్రారంభించడం సంతోషకరమని, ప్రజా ప్రతినిధులు ప్రజల ప్రాథమిక అవసరాల పట్ల, ఇంతటి బాధ్యతతో వ్యవహరించడం స్ఫూర్తిదాయకమని పలువురు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్ చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలపై కృతజ్ఞతలు తెలియజేశారు.

# సమానత్వానికి ప్రతీక అంబేద్కర్: సర్పంచ్ బుజ్జి

కొండమల్లేపల్లి,ఏప్రిల్ 14, ( ప్రజా జ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత, విశ్వరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కొర్ర తండా గ్రామపంచాయతీ ఆవరణలో



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బుజ్జి మాట్లాడుతూ అంబేద్కర్ భారత దేశ భవిష్యత్తును మార్చిన మహనీయుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, జ్ఞాన సముద్రుడు అని కొనియాడారు. ఆయన అందించిన రాజ్యాంగ ఫలాలు, సమానత్వ సిద్ధాంతాలు సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు.అంబేద్కర్ ఆశయాలను గౌరవిస్తూ సామాజిక సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లచ్చిరామ్ నాయక్,ఉప సర్పంచ్ నాగరాజ్ నాయక్, పంచాయతీ కార్యదర్శి విజయ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడలో ఘనంగా అంబేద్కర్ జయంతి

మర్రిగూడ, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి ): మర్రిగూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సర్పంచ్ వీరమళ్ళ శిరీష లోకేష్ గౌడ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె





మాట్లాడుతూ మన దేశానికి ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రాసిన గొప్ప నేత అంబేద్కర్ అని,ఆయన వేసిన బాటలోనే ఇప్పటికీ మనం నడుస్తున్నాం. ఆయన ఆచరణాలను పాటిద్దాం అని సూచించారు. అనంతరం బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంను ఆమె ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మునయ్య ,మాజీ సర్పంచ్ నల్ల యదయ్య గౌడ్, సూపరెండేంట్ యాకుబ్,కార్యదర్శి యూసుఫ్ ,వార్డ్ సభ్యులు యండి జమీర్, మహేశ్వరం యాదమ్మ, రమేష్,నల్ల చంద్రశేఖర్ గౌడ్,సిలివేరు రఘు ,తిరుమని అంజమ్మ నాయకులు పందుల రాములు గౌడ్,అంగడివాడి టీచర్లు,ఆశ వర్కర్స్ ,పాత్రికేయులు మహేశ్వరం సతీష్,గునుగంటి యదయ్య ,గొట్టిముక్కుల ప్రకాష్ ,ఈద రాములు ,అమంచ రమేష్ ,పల్లె ప్రవీణ్ ,యూసుఫ్,ఎడ్ల ముత్తయ్య,అబ్రహం ,నజీర్, ఆర్నల్, రవి,నగేష్,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మహనీయుడు అంబేద్కర్: రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి): బి .ఆర్ . అంబేద్కర్ అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మహనీ



యుడని బీఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సబ్బండ వర్గాల ప్రజలకు హక్కులు పంచిన సమ సమాజ స్థాపకుడు అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగానికి రూపకల్పన చేసిన మహా మేధావి అంబేద్కర్ గారని తెలిపారు.అంబేద్కర్ స్ఫూర్తితోనే బీఆర్ఎస్ పాలన కొనసాగిందని,



కుల వివక్ష లేకుండా సమానత్వం కలిగిన ప్రజాస్వామిక దేశ నిర్మాణంలో ఆయన ఆశయాలు కీలకమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కూడా రాజ్యాంగబద్ధంగా సాధ్యమైనందుకు అంబేద్కర్ దార్శనికతే కారణమని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం జనాభా నిష్పత్తి ప్రకారం ప్రత్యేక ప్రగతి నిధి చట్టాన్ని అమలు చేసిందని తెలిపారు. దళిత పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందిస్తూ ప్రత్యేక ప్రోత్సాహక పథకాలు విజయవంతమయ్యాయని చెప్పారు. ఆహార తయారీ పరిశ్రమల స్థాపనకు తక్కువ వడ్డీకే రుణాలు అందించడాన్ని గుర్తు చేశారు.పట్టిక జాతులు, పట్టిక తెగల విద్యాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన గురుకులాలు విశేష ఫలితాలు సాధించాయని, విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, తెలంగాణ రాష్ట్ర కార్యాలయానికి అంబేద్కర్ పేరును పెట్టడం ద్వారా ప్రభుత్వం ఆయనకు గౌరవం చాటిందని తెలిపారు. ఈ చర్యలు భావితరాలకు అంబేద్కర్ ఆశయాలను చేరవేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కేతావత్ బిల్యా నాయక్, టీవీఎన్ రెడ్డి, గాజుల ఆంజనేయులు, కౌన్సిలర్లు కేతావత్ రూప్లా, పొట్ట మురళి, పొట్ట మధు, బొడ్డుపల్లి కృష్ణ, బురాన్, గందూరి లక్ష్మణ్, వడత్య గణేష్, ముదిగొండ హరిదాస్, గోరేటి జైపాల్, నేనవత్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# జై భీమ్ నినాదాలతో మార్మోగిన కోల్ముంతల్ పహాడ్

కొండమల్లేపల్లి,ఏప్రిల్ 14, (ప్రజా జ్యోతి): ఉమ్మడి కోల్ ముంతలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు



అర్పించారు. ఈ కార్యక్రమంలో కోల్ముంతల్ పహాడ్ సర్పంచ్ రమావత్ సరస్వతి రవి నాయక్,కేశ్య తండా సర్పంచ్ రాజు నాయక్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి అంబేద్కర్ ఆశయాలను కొనియాడారు. "ఎంత కాలం బతికామన్నది కాదు, ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం" అనే బాబాసాహెబ్ సందేశం సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, యువత అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామావత్ లాలు నాయక్,మాద్గుల యాదగిరి,ఉపసర్పంచ్ దారంగుల వెంకటేష్, వార్డు సభ్యులు బొడ్డుపల్లి మల్లయ్య, ఆలకుంట రాజు, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు వాస్కుల యాదయ్య, సురేష్, శీను, శ్రీరాములు, బాలు, బొడ్డుపల్లి దశరథం, యాదగిరి,



నాగేంద్రబాబు, వసుకుల వెంకటయ్య, వసుకుల లక్ష్మణ్, రాముని గుండ్ల తండా వార్డు సభ్యుడు చింటూ,శ్రీను, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వస్కుల యాదయ్య, లచ్చిరాం, విజయ్, మల్లేష్, పాండు రామకృష్ణ, సీనియర్ నాయకులు నగేష్, కాళు, శ్రీరాములు, రాంబాబు, బాబు మరియు మహిళలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువత సభ్యులు, బంజారా సేవాలాల్ ఛానల్ మోహన్ పవర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే మొబైల్ నంబర్‌ను నమోదు చేసుకోవాలి

నాంపల్లి, ఏప్రిల్,14(ప్రజా జ్యోతి): రైతులకు ప్రభుత్వం అందజేస్తున్న రైతు భరోసా, ఫార్మర్స్ రిజిస్ట్రీ మరియు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌లలో ఒకే మొబైల్ నంబర్‌ను నమోదు చేసుకోవాలని నాంపల్లి మండల వ్యవసాయ అధికారి బండారు శివ పేర్కొన్నారు.ఆయన



మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు మరియు ఎరువుల కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు ఈ మూడు విభాగాలలో వేర్వేరు ఫోన్ నంబర్లు ఉన్నట్లయితే భవిష్యత్తులో ఎరువుల బుకింగ్ సమయంలో సాంకేతిక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. వేర్వేరుగా ఉన్నా లేదా పాత నంబర్ అందుబాటులో లేకపోయినా వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి ఒకే నంబర్ ఉండేలా అప్డేట్ చేయించుకోవాలి.దీనివల్ల ప్రభుత్వ పథకాల అమలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని తెలిపారు.

# అంబేద్కర్ ఆశయాలే మార్గదర్శకం: ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ,ఏప్రిల్ 14, (ప్రజా జ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్



135వ జయంతి సందర్భంగా దేవరకొండ పట్టణంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అంబేద్కర్ ఈ శతాబ్దపు మహా మేధావి, కోట్లాది ప్రజల జీవితాల్లో భరోసా నింపిన మహనీయుడు అని కొనియాడారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి గొప్ప విలువలను భారత రాజ్యాంగం ద్వారా అందించిన మహోన్నత నాయకుడు అని తెలిపారు.అంబేద్కర్ చూపిన మార్గం సమాజానికి ఎల్లప్పుడూ దిశానిర్దేశం చేస్తుందని, వారి ఆశయాలకు అనుగుణంగా సమాన అవకాశాలు కలిగిన సమాజ నిర్మాణం కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా, సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా దేవరకొండ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ జయంతి

మఠంపల్లి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి): భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా మఠంపల్లి మండల వ్యాప్తంగా ఉత్సవాలు





అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. స్థానికంగా గ్రామాలలో పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. తెల్లవారు జాము నుంచే అంబేద్కర్ విగ్రహాల వద్దకు పెద్ద సంఖ్యలో ప్రజలు చేరుకుని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా యువత, దళిత సంఘాలు, వివిధ సామాజిక సంస్థలు భారీ ర్యాలీలు నిర్వహించాయి."జై భీమ్" నినాదాలతో వీధులు మార్మోగిపోయాయి.అంబేద్కర్ చిత్రపటాలతో అలంకరించిన వాహనాలతో శోభాయాత్రలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు. సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. యువత ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఇక పలు ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# అంబేద్కర్ ఉత్స వాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

భువనగిరి ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి): భారత,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా హైదరాబాద్ చౌరస్తా నుండి అంబేద్కర్,చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించగా ఈ ర్యాలీలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు,మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ జయంతి వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకున్న అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్య క్రమంలో వారు మాట్లాడుతూ, అంబేద్కర్,దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి భారతీ యుడికి సమాన హక్కులు కల్పించే గొప్ప గ్రంథమని కొనియాడారు.అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం సాధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేసారు..ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం జిల్లా అధికారులు, చైర్మన్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు,



అన్ని పార్టీల నాయకులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# గొప్ప రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్: ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి,ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి): భారతదేశాన్ని అత్యున్నత విలువలతో కూడిన లౌకిక,గణతంత్ర, ప్రజాస్వామిక దేశంగా తీర్చి దిద్దేందుకు కృషిచేసిన రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా, భువనగిరి పట్టణంలోని, అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే,కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో కలిసి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు,భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టిన గొప్ప దార్శనికుడు అంబేద్కర్,దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించడంతో పాటు, మహిళా,సాధికారతకు మరియు,కార్మికుల హక్కుల పరిరక్షణకు ఆయన చేసిన కృషి అనిర్వచనీయమని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై



ఉందని గుర్తు చేశారు.తెలంగాణలోని మన ఇందిరమ్మ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు



అనుగుణంగానే ముందుకు సాగుతోందని, సామాజిక న్యాయమే లక్ష్యంగా దేశంలోనే తొలిసారిగా మన కాంగ్రెస్ ప్రభుత్వం,చేపట్టిన కుల గణన ద్వారా వనరులు మరియు అవకాశాలను , జనాభా ప్రాతిపదికన అందరికీ సమానంగా పంపిణీ చేసేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.రాజ్యాంగ పరిరక్షణలో మరియు మానవ హక్కుల సాధనలో మన ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.అలాగే ఇంతియాజ్ మాట్లాడుతు ప్రజాస్వామ్యాన్ని మతోన్మాదుల నుండి కాపాడుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.బీజేపీ మతోన్మాదం సృష్టించి ఎన్నికల్లో ఓట్లను దండుకోవాలని చూస్తుందని కాంగ్రెస్ పార్టీ ఉన్నంత కాలం అది సాధ్యం కాదని అన్నారు.అలాగే అంబేద్కర్ ఆశయాలను కొనసా గించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

### పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రతినిధి
## సిహెచ్ డానియల్ ఆధ్వర్యంలో 20 వీల్ చైర్స్ పంపిణీ



బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఏప్రిల్ 14 నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండలం మెండోరా గ్రామంలో జిల్లా ప్రతినిధి సిహెచ్ డానియల్ ఆధ్వర్యంలో అవసరమైన వారికి వీల్ చైర్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శారీరక ఇబ్బందులతో బాధపడుతున్న వారికి సహాయంగా28 వీల్ చైర్లు అందజేశారు. ఈ సందర్భంగా సిహెచ్ డానియల్ మాట్లాడుతూ, సమాజంలో ఉన్న పేద, అంగవైకల్యం కలిగిన నిరుపేద కుటుంబాలకు సహాయం అందిస్తూ బలహీన వర్గాలకు సహాయం చేయడం సంస్థ లక్ష్యమని తెలిపారు ఉచిత పంపిణీ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలు గ్రామాలు తాండాలు పల్లె గ్రామాల్లో అవసరమైన నిరుపేద కుటుంబాలకు సహాయమందించడమే సమస్త లక్ష్యం అని వారన్నారు . ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని చెప్పారు. స్థానికులు ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, అవసరమైన వారికి సహాయం అందించడం ఎంతో సంతోషకరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంట లక్ష్మి రమేష్ కంతం సత్యం స్పెషల్ వర్కర్ అశోక్ మనోహర్ సఫల అశోక్ కొత్తూరు నరేష్ ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు

### అచ్చనపల్లిలో ఘనంగా
## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 జయంతి





బోధన్. ఏప్రిల్ 14. నిజామాబాద్ జిల్లా బోధన పట్టణంలోని ఆచన్ పల్లి ఒకటో వార్డులో కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తి అంబేద్కర్ గారికి పూలమాలలు వేసి ఆయన జయంతిని చాలా ఘనంగా జరుపుకున్నారు అంబేద్కర్ జయంతి సందర్భంగా మాజీ సర్పంచ్ బంటు సాయిలు రామకృష్ణ అభిలాష్ సురేందర్ వార్డు ప్రజలు అందరు కలిసి ఈరోజు అంబేద్కర్ 135 వ జయంతిని చాలా ఘనంగా జరుపుకున్నారు ఆయన చేసిన సేవలను ఎన్నటికీ మరవపోమని ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ కాకుండా బీసీలకు కూడా నేత అంటే బాబాసాహెబ్ అంబేద్కర్ ఆయన పూర్తి పేరు భీమ్రావు అంబేద్కర్ అని పిలుస్తారు ఆయన లేకపోతే రిజర్వేషన్ అనే పదము అనేది లేకుండా పోయేది. చీకటి గదిలో కూతురు చదువుకున్న ఆయన లండన్ ఎల్ఎల్బి చదివారు ఇటువంటి వారి గురించి ఎంత చెప్పినా తక్కువే మన భారత రాజ్యాంగాన్ని రచించిన రచయిత బాబాసాహెబ్ అంబేద్కర్ యువజన జయంతిని మనం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది.

### కమ్మర్పల్లి పోలీస్ స్టేషన్లో
## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



కమ్మర్పల్లి, ( ప్రజాజ్యోతి )ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను కమ్మర్పల్లి పోలీస్ స్టేషన్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీంఘల్ సీఐ శ్రీ పొన్నం సత్యనారాయణ మరియు కమ్మర్పల్లి ఎస్ఐ శ్రీ జి. అనిల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీఐ పొన్నం సత్యనారాయణ మాట్లాడుతూ.. దేశానికి అంబేద్కర్ అందించిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఆయన ఆశయాలైన సమానత్వం, న్యాయం మరియు రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, వాటిని అనుసరించడం ద్వారానే ఉన్నత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం ఎస్ఐ అనిల్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో శాంతి భద్రతలను కాపాడటంలో మరియు చట్టపరమైన విలువలను అమలు చేయడంలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు బాధ్యతలను కూడా విస్మరించకూడదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు ఇతర ముఖ్యులు పాల్గొని బాబాసాహెబ్కు నివాళులు అర్పించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం





కమ్మర్ పల్లి ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 14: పెరుగుతున్న ఎండల దృష్ట్యా సామాజిక బాధ్యతగా లయన్స్ క్లబ్ ఆఫ్ కమ్మర్ పల్లి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం భీంగల్ సీఐ సత్యనారాయణ గౌడ్, ఎస్సై అనిల్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. ప్రయాణికులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు బస్టాండ్ ఆవరణలో కూల్ క్యాన్ వాటర్ సౌకర్యంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు ఇది ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ వారు ఎల్లప్పుడూ సామాజిక దృక్పథంతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని, మునుముందు కూడా ఇలాంటి మరిన్ని ప్రజా ఉపయోగకర పనులు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లుక్క గంగాధర్, కోశాధికారి తెడ్డు రమేష్, సభ్యులు పాలెం నర్సయ్య , కనక గంగాధర్, సున్నం మోహన్, బద్రి రాజశేఖర్, గుండోజి రవీందర్, చింత ప్రదీప్, సుంకేట బుచ్చన్న, జగన్, పోల్కం మనోహర్ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా రహదారి భద్రత ప్రతిజ్ఞ



కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 14. (ప్రజాజ్యోతి) అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సమక్షంలో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం, ఇతరులకు తెలియజేయడం, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవించడం, ప్రమాదాలను నివారించడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేయబడింది. ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, రోడ్డు భద్రతకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని తెలియజేశారు.

**రహదారి భద్రతా ప్రతిజ్ఞ**

నేను భారతదేశ పౌరుడిగా, మోటారు వాహనముల చట్టంలో పొందుపరిచిన రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తానని, ఇతరులకు తెలియజేస్తానని, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తానని, రోడ్డు ప్రమాదములు జరుగకుండా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణశుద్ధితో నిర్వహిస్తానని, రోడ్డుపై ప్రయాణించినపుడు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘన గాని, ప్రేరేపించడం గాని లేకుండా ప్రజలందరూ మన రోడ్లపై సురక్షితంగా ప్రయాణం చేయడానికి సహకరిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. అని చేపించారు.

### పిడిఎస్యు వ్యవస్థాపకుడు
## జార్జి రెడ్డి 54వ వర్ధంతి ఘనంగా నిర్వహణ



బాన్సువాడ, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) బీర్కూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా ఫూలే పాఠశాలలో పిడిఎస్యు వ్యవస్థాపకుడు కామ్రేడ్ జార్జి రెడ్డి 54వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పిడిఎస్యు(ఎస్) నాయకుడు బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు(ఎస్) ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్. బాలరాజు మాట్లాడుతూ, ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన విప్లవ నాయకుడు జార్జి రెడ్డి అని కొనియాడారు. యూనివర్సిటీలో దోపిడీ శక్తులు, మతోన్మాద శక్తుల అరాచకాలను ఎదుర్కొన్న ధైర్యవంతుడు ఆయనని పేర్కొన్నారు. ఎంఎస్సీ ఫిజిక్స్లో గోల్డ్ మెడల్ సాధించిన ప్రతిభావంతుడైన విద్యార్థి నాయకుడు జార్జి రెడ్డి విద్యార్థి ఎన్నికల్లో కూడా భారీ మెజారిటీతో విజయం సాధించారని గుర్తుచేశారు. ఆయన నాయకత్వం మతోన్మాద శక్తులకు సవాల్గా మారడంతో, పథకం ప్రకారం 1972 ఏప్రిల్ 14న క్యాంపస్లో హత్యకు గురయ్యారని తెలిపారు. జార్జి రెడ్డి మరణంతో ఉద్యమం ఆగిపోలేదని, ఆయన చూపిన మార్గంలో పిడిఎస్యు గత 54 ఏళ్లుగా విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తోందని చెప్పారు. విద్యార్థులు ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు గణేష్, సాయికుమార్, శంకర్, నరేష్, అభిలాష్ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ జయంతి
## సందర్భంగా మెగా రక్తదాన శిబిరం







కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 14. (ప్రజాజ్యోతి) ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవియఫ్) కామారెడ్డి జిల్లా విభాగం ఆధ్వర్యంలో, భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా, తలసీమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం జిల్లా కేంద్రంలోని కర్షక్ డిగ్రీ కళాశాలలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తలసీమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలకు నిరంతర రక్తదానం ఎంతో అవసరమని, సమాజంలో ప్రతి ఒక్కరూ రక్తదానం పట్ల అవగాహన పెంచుకొని ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన దాతలకు కలెక్టర్ స్వయంగా సర్టిఫికెట్లు హెల్మెట్లు అందజేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ విక్టర్, ఐవియఫ్ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సమాజ సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కలెక్టర్ తెలిపారు.

### టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో
## అంబేద్కర్ జయంతి వేడుకలు



కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 14. (ప్రజాజ్యోతి) అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నాయకులు, సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం మార్గదర్శకమని పేర్కొన్నారు. మన ఆశయాలను సమాజంలో ముందుకు తీసుకు వెళ్ళవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆయన చూపిన మార్గంలోనే సమాజ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు డాకూరి మోహన్, తెడ్డు సాయిలు, పట్నం నర్సింలు, హరీష్ ( చిన్న ), సుంకరి సంజీ

### బడుగు బలహీన వర్గాలు సమాజంలో
## విద్యావంతులుగా ఎదగాలి: మియాపురం శశి కాంత్

బాన్సువాడ ఆర్ సి ఎప్రిల్ 14 (ప్రజా జ్యోతి) బీకూరు మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన బీర్కూర్ ఎస్సై వికె రాములు. మియా పురం శశికాంత్, అనంతరం శశికాంత్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ రూపకర్త గొప్ప మేధావి అయన వల్లనే సమాజంలో ఎస్సీలు ఎస్టీలు, బీసీలు తలెత్తుకొని విద్యావంతులుగా నేడు తల ఎత్తుకొని తిరుగుతున్నారన్నారు ప్రతి ఒక్కరూ ఆయన చూపిన బాటలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సర్పంచ్ ధర్మతేజ , మేకల విట్టల్, సందీప్, బసవరాజ్పుటేల్ , కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బొయిని శంకర్ మార్కెట్ కమిటీ ఉప అధ్యక్షుడు యమ రాములు తది తరులు పాల్గోన్నారు.



### నాగన్పల్లిలో అగ్నిప్రమాదం
## గడ్డిలోడుతో వెళ్తున్న వాహనం దహనం





ప్రజాజ్యోతి బోధన్. రూరల్ ఏప్రిల్ 14.. భోజనం మండలం నాగంపల్లి పాత రోడ్డు మంగళవారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది బొలెరో వాహనంలో గడ్డి కట్టలు తరలిస్తుండగా విద్యుతు వైర్లు. తగలడంతో ఒకసారిగా మంటలు తెలరేగాయి దగ్ధమయ్యాయి మంటలు వేగంగా వ్యాపించి వాహనానికి అంటుకున్నాయి. స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు.

### అగ్ని మాపక పోస్టర్ను ఆవిష్కరించిన
## బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



ప్రజా జ్యోతి బోధన్. రూరల్ ఏప్రిల్ 14.. నిజాంమాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆవిష్కరించారు రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల14 నుంచి 20.వరకు ఇవారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు ఈ కార్యక్రమంలో భోజనం సబ్ కలెక్టర్ వికాస్ మామ తాసిల్దార్ విట్టల్ మున్సిపల్ చైర్మన్ పద్మశాత్ రెడ్డి అగ్నిమాపక సీఐ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు







కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 14. (ప్రజాజ్యోతి) జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళు లర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆయన చూపించిన మార్గం సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా, విద్య ద్వారా మాత్రమే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ ఆర్టికల్స్ (ఆర్టికల్స్) పై జిల్లా కలెక్టర్ సమగ్రంగా వివరిస్తూ రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి ఆర్టికల్ దేశ ప్రజల హక్కులు, బాధ్యతలు, సామాజిక న్యాయం సమానత్వాన్ని పరిరక్షించేందుకు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా మౌలిక హక్కులు, దిశానిర్దేశక సూత్రాలు (డైరెక్టివ్ ప్రిన్సిప్లేస్), పరిపాలనా వ్యవస్థకు సంబంధించిన ఆర్టికల్స్ గురించి సవివరంగా చర్చించారు. అలాగే, డాక్టర్ అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ఒక ప్రజాస్వామ్య, సమానత్వం ఆధారిత దేశంగా ఎదిగిందని కొనియాడారు. అనంతరం ఆయన చూపిన మార్గంలో నడవాలని, రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని అందరికీ పిలుపునిచ్చారు. అనంతరం కైలాస్ రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ ఎన్ వి గిరి, తహసీల్దార్ హిమబిందు మున్సిపల్ ఛైర్పర్సన్ ఉమారాణి వివిధ శాఖల అధికారులు, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నింగిని తాకే 'గౌరవం'.. శ్రమనే నమ్ముకున్న 'అనిల్'లం

- మోకు ముడిలో ఆత్మగౌరవం.. గీత వృత్తిలో సరికొత్త సంతకం
- 13 ఏళ్లుగా సాహస యాత్ర.. తుజల్పూర్ గడ్డపై అనిల్ గౌడ్ ప్రస్థానం



నర్సాపూర్ ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి) అది ఆకాశం అంచున సాగే సాహస యాత్ర.. ప్రకృతి ప్రసాదించిన అమృతాన్ని ఒడిసిపట్టే అక్షయ పాత్ర! పొద్దుపొడవక ముందే.. పుడమి నిద్రలేవక ముందే.. నడుముకు మోకు కట్టి, చేత గీత కత్తి పట్టి, గాలిలో విన్యాసం చేస్తూ నింగిని ముద్దాడే ఈత వృక్షంపై తలరాతను రాసుకునే శ్రమజీవి ఆయన.. ఆయనే నర్సాపూర్ మండలం తుజల్పూర్ గ్రామ ముద్దుబిడ్డ కలలి అనిల్ గౌడ్. "గౌడన్నా.. సాటిలేరు నీకన్నా" అన్న నినాదాన్ని అక్షరాలా నిజం చేస్తూ, తన వృత్తినే దైవంగా భావించి నిరంతరం శ్రమిస్తున్న అనిల్ తీరు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తోంది.

**పట్టుదలకు 'పదమూడేళ్లు'**

మారుతున్న కాలంతో పాటు కులవృత్తులు మరుగున పడుతున్న తరుణంలో, అనిల్ గౌడ్ గత 13 ఏళ్లుగా తన పూర్వీకుల వారసత్వాన్ని గుండెలకు హత్తుకుని ముందుకు సాగుతున్నాడు. ఈత చెట్లపైకి అవలీలగా ఎగబాకుతూ ఆయన చూపే తెగువ వెనుక ఒక సామాజిక బాధ్యత ఉంది. ఆయన గీసే ప్రతి చుక్కలోనూ ప్రకృతి స్వచ్ఛత ఉంది.. పడే ప్రతి చెమట చుక్కలోనూ ఆత్మగౌరవ గాథత ఉంది. ఎండను ఎండ అనక, వానను వాన అనక, ప్రాణాలను పణంగా పెట్టి ఆయన చేసే సాహసం "గీత వృత్తికే వన్నె" తెస్తోంది.

**అస్తిత్వానికి ఆయువుపట్టు**

"చెట్టును నమ్ముకున్నోడు చెడిపోడు" అనే నానుడిని అనిల్ నిజం చేస్తున్నాడు. సమాజానికి కల్తీ లేని 'నీరా'ను అందిస్తూ, ఆరోగ్య ప్రదాతగా నిలుస్తున్నారు. తుజల్పూర్ పరిసరాల్లో అనిల్ గౌడ్ పేరు వినబడితే చాలు.. ఒక గౌరవం, ఒక ఆత్మీయత ఉట్టిపడతాయి. కేవలం వృత్తికే పరిమితం కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెడుతున్నారు.

**అక్షర.. నీరా'జనం'**

కాయకష్టమే కనిష్టాక్షరంగా.. నిజాయితీనే పెట్టుబడిగా పెట్టి దశాబ్దానికి పైగా సాగుతున్న అనిల్ గౌడ్ ప్రస్థానం అభినందనీయం. పట్టుదలకు నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తున్న ఆయనను చూసి ఊరు గర్విస్తోంది. అనిల్ ఇలాగే తన శ్రమతో కులవృత్తికి పట్టాభిషేకం చేస్తూ పదిమందికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షిద్దాం.వృత్తిపై మమకారం.. శ్రమలో సత్కారం.. ఇదీ అనిల్ గౌడ్ అలంకారం!

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్

- ఆయన అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగిద్దాం
- ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు - నివాళులర్పించిన కలెక్టర్ ప్రతి మాసింగ్, ఎస్పీ డివి శ్రీనివాసరావు





మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 14 బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నా రు.: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా కేంద్రంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్హా జయంతి వేడుకలను ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాందాస్ చౌరస్తాలో నిర్వహించగా, కలెక్టర్ ప్రతిమా సింగ్ , ఎస్పీడీ.వి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగాహా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, షెడ్యూల్ కులముల మార్గదర్శకులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రపంచంలో చిన్న చిన్న దేశాలు సాధించని స్వేచ్ఛ భారతదేశం సాధించిందంటే అది డాక్టర్ అంబేద్కర్ కృషి అన్నారు. అన్నిదేశాలనుండి స్వీకరించిన అంశాలతో రాజ్యాంగం రూపొందించడం జరిగిందని, మేధావుల ఆలోచనల వలననే మనం ఈ రోజు ప్రజాస్వామ్యంతో స్వేచ్ఛ, స్వతంత్ర్యాన్ని అనుభవిస్తూ ఆనందంగా జీవిస్తున్నామన్నారు. ఉన్నత భావాలతో రచించిన రచనలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకొని, జీవితాలను ప్రభావితం చేశాయన్నారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజ్యాంగం స్వేచ్ఛను,సమానత్వాన్ని ప్రసాదించిందని, సమాజంలో ప్రజలందరూ ఆనందంగా జీవించేందుకు రాజ్యాంగం దోహదపడిందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి,ఎస్సీ కార్పొరేషన్ అధికారి డిఆర్డిఓ శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఎఫ్ ఓ జో.జి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, అంబేద్కర్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు ఆకుల పెంటయ్య, కమిటీ చైర్మన్ దుబాషి సంజీవ్ , వైస్ చైర్మన్ గరుగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, కార్యదర్శి నాగరాజు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర చెరపని ముద్ర.. బిఆర్ అంబేద్కర్!

- న్యాయకోవిదుడి కల.. 'భారత రాజ్యాంగం'..!
- అట్టడుగు వర్గాలకు ఆయుధం.. సామాజిక న్యాయానికి శాసనం
- బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా 'ప్రజాజ్యోతి' ప్రత్యేక కథనం





నర్సాపూర్ ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి) భారతమాత నొసట అంబేద్కర్ దిద్దిన తిలకం.. భారత రాజ్యాంగం.! అది కేవలం చట్టాల పుస్తకం కాదు, కొన్ని కోట్ల మంది భారతీయుల ఆత్మగౌరవ పత్రం. ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోయేలా, భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిచెబుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన ఈ రాజ్యాంగం, ఆధునిక భారతదేశానికి దిక్సూచిగా నిలుస్తోంది. నేడు సమాజంలో సామాజిక న్యాయం వెల్లివిరుస్తుందన్నా, బలహీన వర్గాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయన్నా అది బాబాసాహెబ్ దార్శనికతకు నిలువెత్తు సాక్ష్యం.

**అక్షర రూపంలో సామాజిక విప్లవం!**

వందల ఏళ్ల అణచివేతను, వివక్షను చూసిన సమాజంలో 'సమానత్వం' అనే విత్తనాన్ని రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ నాటారు. రాజ్యాంగంలోని అధికరణలు కేవలం నిబంధనలు కావు.. అవి పేదవాడికి దక్కిన హక్కులు. కుల, మత, వర్గ విభేదాలు లేకుండా 'చట్టం ముందు అందరూ సమానులే' అని చాటిచెప్పడం ద్వారా ప్రజాస్వామ్యానికి పునాది వేశారు. మహిళలకు సమాన హక్కులు, ఆస్తిలో వాటా కల్పించడం ద్వారా వారిని సమాజంలో భాగస్వాములను చేశారు. అట్టడుగు వర్గాలకు విద్య, ఉద్యోగాల్లో ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా సామాజిక అసమానతలను తొలగించే ప్రయత్నం చేశాడు అంబేద్కర్.

**నేటి సమాజంలో రాజ్యాంగం పాత్ర**

నేడు మనం అనుభవిస్తున్న వాక్ స్వాతంత్ర్యం నుంచి ఓటు హక్కు వరకు అన్నీ రాజ్యాంగం ప్రసాదించినవే. సామాజిక న్యాయం అనేది కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా చూడటంలో రాజ్యాంగం ఒక 'రక్షాకవచం'లా పనిచేస్తోంది. కోర్టులు ఇచ్చే చారిత్రాత్మక తీర్పులన్నీ అంబేద్కర్ ఆలోచనా విధానానికి ప్రతిబింబాలే.

**మహనీయుడి ఆశయాలు.. ప్రపంచానికే మార్గదర్శకాలు**

బి.ఆర్. అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు, ఒక గొప్ప వ్యవస్థ. ఆయన రచించిన రాజ్యాంగం ఉన్నంతవరకు ఈ దేశంలో ప్రజాస్వామ్యానికి డోకా లేదు. ఆ మహనీయుడి ఆశయాలను గౌరవించడం అంటే, రాజ్యాంగం కల్పించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించడమే. శ్రమను నమ్ముకున్న వాడు, విద్యను ఆయుధంగా మలచుకున్న వాడు అంబేద్కర్‌లా ప్రపంచానికే మార్గదర్శి అవుతాడనడంలో ఎలాంటి సందేహం లేదు.

**రాజ్యాంగం.. గొప్పతనానికి నిదర్శనం!**

నేడు దేశవ్యాప్తంగా అమలులో ఉన్న ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ వంటి అనేక అభివృద్ధి పథకాలకు రాజ్యాంగమే ప్రాతిపదిక. ఇతర ప్రజాస్వామ్య దేశాలు కూడా భారత రాజ్యాంగంలోని అంశాలను స్ఫూర్తిగా తీసుకోవడం అంబేద్కర్ గొప్పతనానికి నిదర్శనం.

# స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

- మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



తొగుట, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి): భారత దేశంతో పాటు ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి కొనియాడారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం తొగుట మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలే నేటి సమాజానికి మార్గదర్శకాలని తెలిపారు. అదే స్ఫూర్తితో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర సాధనలో. అహర్నిశలు కృషి చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ నాడు కెసిఆర్ సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడంతో పాటు దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయగా సీఎం రేవంత్ రెడ్డి ఆంక్షలు విధించడం సబబు కాదన్నారు. దళితుల ఆర్థికాభివృద్ధి కోసం దళిత బంధు వంటి వినూత్న పథకాలను ప్రవేశపెట్టి, కాంట్రాక్టుల్లో, నామినేట్ పోస్టుల్లో రిజర్వేషన్లు కల్పించడం, ఉన్నత విద్యను అభ్యసించేందుకు దళిత విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సొసైటీ చైర్మన్ కె హరికృష్ణా రెడ్డి, జప్తిలింగారెడ్డిపల్లి సర్పంచ్ బక్క కనకయ్య, నాయకులు చిలువెరి మల్లారెడ్డి, దోమల కొమురయ్య, వేల్పుల స్వామి, సుతారి రమేష్, ఎల్లం, మంగ నర్సింలు, మాదాసు అరుణ్ కుమార్, బండారు స్వామిగౌడ్, డబ్బికారి పెంటోజీ, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శివయ్య, భాస్కర్ గౌడ్, సుభాష్, ప్రశాంత్, పర్శయ్య, పర్శరాములు, ఎల్లగౌడ్, భాస్కర్, కమలాకర్, కృష్ణ, యాదగిరి, కిషన్, ఆంజనేయులు, గణేష్, నరేందర్, వెంకటేష్, జహంగీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల 'ఆశాజ్యోతి అంబేద్కర్'!

- ప్రతిఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలి
- సర్పంచ్‌తో పాటు దళిత సంఘం నాయకులు నివాళి



నర్సాపూర్ ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి) అణగారిన వర్గాల విముక్తి కోసం, సమసమాజ స్థాపన కోసం పోరాడిన మహనీయుడు.. భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ యాదగిరి గౌడ్, ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని ఖాజీపేట గ్రామ పంచాయతీ వద్ద దళిత సంఘ నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరం జరుపుకున్నారు. సర్పంచ్‌తో పాటు దళిత సంఘం నాయకులు గోపాల్, శేఖర్ మాట్లాడుతూ.. ప్రపంచమే గర్వించదగ్గ రాజ్యాంగాన్ని అందించి, సమాజంలో సమానత్వానికి బాటలు వేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల వల్లే నేడు అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధి మహిపాల్ రెడ్డి, కర్రె మల్లా గౌడ్, నాగేష్, అశోక్, రవి, పోచయ్య మరియు యువకులు, గ్రామస్తులు పాల్గొని 'జై భీమ్' అంటూ నినాదాలు చేశారు.

## అంబేద్కర్ ఆశయాలను సాధించే

# దిశలో ప్రతి ఉపాధ్యాయులు పనిచేయాలి



హవెలి ఘన్ పూర్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 14 : భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బీరుద్దాన్కితుడు డా : బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భముగా పి ఆర్ టీ యు హవేలీ ఘనపూర్ మండల శాఖ.పక్షాన ఏర్పాటు చేసిన కార్యక్రమములో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ మల్లారెడ్డి, మరియు మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తి అంబేద్కర్ గారు అని, అతని చరిత్ర సూర్య చంద్రులు ఉన్నంత కాలం ఉంటుంది అని, దేవుడు ఉన్నాడో లేడో తెలియదు కానీ, అనగారిన వర్గాల కొట్లాది మంది హృదయాలలో గూడు కట్టుకొని దేవుడు అయ్యాడు అంబేద్కర్ అని కొని యాడారు. అంబేద్కర్, పూలే ఆశయాలు దేశ వ్యాప్తంగా ఇప్పటికే వ్యాప్తి చెందాయ్ అని, ఇక వాటిని ఆచరణలోకి తీసుకొని వచ్చి ఆర్థిక, రాజకీయ, సామాజిక సమానత్వం సాధించడమే తరువాయి అని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు నందవరం రఘుబాబు, సంగమేశ్వర్, రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలే పాలనకు ప్రాతిపదిక!

- నర్సాపూర్ ఆర్డిఓ రామకృష్ణ



నర్సాపూర్ ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి) రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ ఆశయాలు ప్రతి అధికారికి, ఉద్యోగికి పాలనలో మార్గదర్శకాలని ఆర్డీఓ రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ.. సామాజిక న్యాయం, సమానత్వమే లక్ష్యంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే నేడు అన్ని వర్గాలకు హక్కులు దక్కుతున్నాయన్నారు. కార్యాలయానికి వచ్చే సామాన్యులకు త్వరితగతిన న్యాయం అందించడమే ఆ మహనీయుడికి ఇచ్చే అసలైన నివాళి అని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నవభారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి!

- నర్సాపూర్‌లో మిన్నంటిన అంబేద్కర్ జయంతి వేడుకలు

నర్సాపూర్ ఏప్రిల్ 14 ( ప్రజాజ్యోతి) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు నర్సాపూర్‌లో మంగళవారం అత్యంత ఘనంగా జరిగాయి. పట్టణ కేంద్రంలోని చిల్డ్రన్స్ పార్క్‌లో ఉన్న అంబేద్కర్ పూర్ణకాయ కాంస్య విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే నేడు దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం సాధ్యమవుతున్నాయని కొనియాడారు. ఆయన ఒక వర్గానికి చెందిన వారు కాదని, యావత్ భారతదేశం గర్వించదగ్గ మేధావి అని పేర్కొన్నారు. బాబాసాహెబ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, కులమతాలకు అతీతంగా సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 'జై భీమ్' నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల

# అభివృద్ధికి కృషి చేసిన అంబేద్కర్

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆక్కం స్వామి



తొగుట, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి): బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆక్కం స్వామి తెలిపారు. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం తొగుట మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆక్కం స్వామి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారతదేశానికి ప్రపంచంలోనే బలమైన ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని, అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి అనగారిన వర్గాలకు సమాన హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడానికి కృషి చేస్తామని, రాజ్యంగా పరిరక్షణకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. అంబేద్కర్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, తొగుట, రాంపూర్ సర్పంచ్ లు పాగాల శోభా కొండల్ రెడ్డి, రాంపూర్ రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొంగరీ నర్సింలు, డైరెక్టర్లు చందా సత్తయ్య, బాలుమల్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు భారత్ తేజ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉల్లెంగుల సాయి ముదిరాజ్, సీనియర్ నాయకులు పబ్బతి మల్లారెడ్డి, నరసింహ రెడ్డి, నిరంజన్ రెడ్డి, కనకయ్య, స్వామి, తెలిపారు చంద్, లింగాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచనలే యువతకు ప్రేరణ

- సర్పంచ్ తిరుపతి రెడ్డి



చిన్నకోడూరు, ఎప్రిల్14,(ప్రజా జ్యోతి):- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలే నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని మెట్ పల్లి గ్రామ సర్పంచ్ తిరుపతి రెడ్డి కొనియాడారు.అంబేద్కర్ 135వ జయంతోత్సవాల సందర్భంగా గ్రామపంచాయతీ వద్ద ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాధాన్యత వంటి అంశాల్లో అంబేద్కర్ చూపిన దారి యువత అనుసరించాలని కోరారు. క్రమశిక్షణతో కూడినవిద్య ద్వారా ఉన్నత స్థాయికి ఎదగాలని యువతకు సూచించారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

– ఎమ్మెల్యే టీఆర్ఆర్



**పరిగి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి) :** భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పరిగి పట్టణంలోని మహనీయుని విగ్రహానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మో హన్ రెడ్డి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికా రులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం అంబేద్కర్ సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధి కోసం చేసిన కృషి అపారమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వం, సామాజిక న్యాయం సాధనకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని, యువత చదువుపై దృష్టి పెట్టి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాలను సాకా రం చేయడం ప్రతి భారతీయుడి బాధ్యత అని తెలిపారు.

## బెన్నూర్ గ్రామంలో 135వ జయంతి

– సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించినలి

– బెన్నూర్ సర్పంచ్ మంజుల, ఉప సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి



**యాలాల్ (ఏప్రిల్ 14): ప్రజా జ్యోతి :** భారత రాజ్యాంగ రూపకర్త, సామాజిక న్యాయానికి మార్గదర్శకుడైన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బెన్నూర్ గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మంజుల అధ్యక్షత వహించగా,ఉప సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు.గ్రామంలో యువకులు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. సమానత్వం, విద్య, హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ఎప్పటికీ చిరస్మరణీయమని అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు,గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. కళాకారుడు సర్పంచ్ భర్త రాంచందర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ జీవిత చరిత్రపై ప్రసంగాలు చేసి ఆయన ఆశయాలను ప్రాచుర్యం చేశారు. ఈ వేడుకలు గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు

అర్పిస్తున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, స్థానిక నాయకులు





**బోయినపల్లి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి) :** అంటరానితనాన్ని రూపుమాపి అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు, భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ అని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ పేర్కొన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం న్యూ బోయినపల్లి అంబేద్కర్ చౌరస్తా, బాపూజీనగర్ చౌరస్తా, మూడవ వార్డు ఈద్గు అంబేద్కర్ నగర్, ఆరవ వార్డు మహాత్మా నగర్ బస్తీల్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను నాయకులు గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం స్థాపించడానికి జీవితాంతం పోరాటం చేశారని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అజిత్, దుర్గయ్య, శ్రీకాంత్, రాజు, ప్రేమ్, రమేష్, వరప్రసాద్, పవన్, ముకేశ్ యాదవ్, ప్రశాంత్, సతీష్, ఏటికె గోపి, ఇల్లందుల శంకర్, దాల్ రాజు, మాన్సోర్, కిషన్, రాజేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్



**ఎల్బీనగర్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** ఎల్బీనగర్ చౌరస్తాలోని భారత రాజ్యాంగ నిర్మాత శ్రీ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయ కోవిదులు, రాజనీతిజ్ఞులు, అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన సంఘసంస్కర్త, భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు భారత రాజ్యాంగ నిర్మాతగా, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత నాయకుడు, ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలిపారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

### కుంట్లూరు 204,208 సర్వేనెంబర్‌లో

# రూ. 200 కోట్ల రూపాయల భూ కబ్జా



- పైసా పైసా పోగేసి మేము ప్లాట్లు కొనుగోలు చేసాము.
- కోట్ల రూపాయలు లంచాలుగా ఇచ్చి వారు అనుమతులు పొందారు.
- అధికారుల తీరుపై మండిపడ్డ చెరుకూరి గోపీనాథ్.
- బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదని పునరుద్ఘాటన

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి) :** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం కుంట్లూరు గ్రామం పరిధిలోని సర్వేనెంబర్ 204,208 అంజనాద్రి నగర్, పార్థసారథి పురం లో సుమారు 200 కోట్ల రూపాయల విలువైన భూములపై కొందరు కబ్జాదారులు కన్నేసి రెవెన్యూ, హెచ్ఎండిఏ అధికారుల అండదండలతో ఆక్రమించుకునేందుకు చూస్తున్నారని ఎన్ని ఎత్తుగడలు వేసిన వారి పాచికలు పారవని అంజనాద్రి నగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చెరుకూరి గోపీనాథ్ ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పార్థసారథి పురం ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బద్దం భూపాల్ రెడ్డి, ల్యాండ్ ఓనర్ గడ్డం కృష్ణ, అంజనాద్రి నగర్, పార్థసారథి పురం ప్లాట్ల యజమానులతో కలసి వారు ప్లాట్లు కొనుగోలు చేసిన స్థలంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. 1994వ సంవత్సరంలో కుంట్లూరు గ్రామంలోని సర్వే నెంబర్ 204,208 లో ప్లాట్లను కొనుగోలు చేసి నేటి వరకు తమ ప్లాట్ల ఆలనా పాలన చూసుకుంటూ వస్తున్నామన్నారు, గడ్డం కుటుంబం ఈ భూములపై చట్టబద్ధమైన హక్కుదారులని, ఆక్యుపెన్సి రైట్స్ సర్టిఫికెట్ పొందిన తరువాత లేఅవుట్ ఏర్పాటు చేసి పలువురికి ప్లాట్ లను విక్రయించడం జరిగిందన్నారు. గత మార్చి నెల 27న గురు కృప డెవలపర్స్ ఏకేపీ రెడ్డి, మాడుగుల శ్రీనివాస్ గౌడ్, మాడుగుల వినయ్ కుమార్ తాము ప్లాట్లు కొనుగోలు చేసిన భూమిలోకి అక్రమంగా చొరబడి వారి అనుచరులతో దౌర్జన్యంగా కాంపౌండ్ గోడలను కూల్చివేసి లేఅవుట్ రోడ్డును ఆక్రమించి ప్లాట్ యజమానులను బెదిరించడం జరిగిందన్నారు.ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన పోలీసులు స్పందించలేదన్నారు. వాకిటి పుల్లారెడ్డి నుండి మాడుగుల పున్నయ్యకు 1979 సంవత్సరంలో విక్రయాలు జరిగినట్లుగా చూపిస్తున్నాయని, అయితే ఈ లావాదేవీలు చట్టబద్ధం కావన్నారు. ఆ భూమి రక్షిత కౌలుదారు గడ్డం సోమయ్యకు చెందినదనే అన్నారు. అనంతరం జరిగిన జీపీఏ లావాదేవీలు, ప్లాట్ల విక్రయాలు చట్ట విరుద్ధమన్నారు. మాడుగుల పున్నయ్యకు ఇచ్చిన ఓఆర్సీ 2009 సంవత్సరంలో జాయింట్ కలెక్టర్ రద్దు చేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై ప్రస్తుతం హైకోర్టులో కేసు పెండింగులో ఉందన్నారు. చట్టబద్ధమైన హక్కులు లేకపోయినా రెవెన్యూ అధికారులు పాస్ బుక్స్ జారీ చేసి భూమిని నాన్ అగ్రికల్చరల్ గా మార్చి ముఖ్యమైన విషయాలను నొక్కి పట్టి,హెచ్ఎండిఏ నుండి అనుమతులు పొందేందుకు సహకరించారన్నారు. అధికారులు ఇచ్చిన తప్పుడు అనుమతుల వలన గురు కృష్ణ డెవలపర్స్ వారు అక్రమంగా తమ లేఅవుట్ లోకి ప్రవేశించి రోడ్లను అడ్డుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీరు హెచ్ఎండిఏ అధికారుల వద్దకు వెళ్లి ఏం కుమ్మక్కు అయ్యారో తమకు తెలియదని, ఫిబ్రవరి 13న వీరికి అనుమతులు ఇచ్చారన్నారు.20వ తేదీన వారికి అనుమతులు ఇచ్చామని ఏదైనా విషయం ఉంటే సివిల్ కోర్టుకు వెళ్లాలని పోస్టులో లెటర్ పంపించారన్నారు. వారికి పర్మిషన్ ఇచ్చేది ఉంటే ముందుగా మీకు తెలియజేస్తామన్న హెచ్ఎండిఏ అధికారులు ఆగమేఘాల మీద వారికి పర్మిషన్ ఇచ్చిన తరువాత తమకు సమాచారం అందించడం ఏంటనే వారు మండిపడ్డారు.వాకిటి పుల్లారెడ్డి విక్రయించిన భూమి మాడుగుల పున్నయ్యకు జిపిఏ చేసి విక్రయించడం జరిగిందన్నారు. మేము చేసిన ఆరోపణల్లో ఏమైనా అవాస్తవాలు ఉంటే విలేకరులు రెవెన్యూ, హెచ్ఎండిఏ అధికారుల వద్దకు వెళ్లి వారి వద్ద నుండి వివరాలు అడిగి వాస్తవాలు తెలుసుకోవచ్చు అన్నారు. పట్టా క్యాన్సిల్ అయిన తరువాత హైకోర్టులో పెండింగ్లో ఉండగా పట్టా ఎలా ఇచ్చారని వారు ప్రశ్నించారు. పైసా పైసా పోగేసి తాము ప్లాట్లు కొనుగోలు చేశామని, చట్టపరంగా తాము న్యాయపోరాటం చేస్తూ ఉంటే ఇప్పుడు వారు కోట్ల రూపాయలు సంబంధిత అధికారులకు లంచాల రూపంలో ఇచ్చి దొడ్డిదారిన అనుమతులు పొందారని ఆవేదన వ్యక్తం చేశారు.తమకు జరిగిన అన్యాయాన్ని హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేయగా హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ జోక్యం చేసుకొని ఇరుపక్షాల వాదనలు విని తమ వైపు న్యాయం ఉందని గ్రహించి డెవలపర్స్ వారు వేసిన అక్రమ కంచెను తొలగించాలని ఆదేశించారన్నారు.ఏది ఏమైనా తమకు న్యాయం జరిగేంత వరకు చట్టపరంగా న్యాయపరంగా తమ పోరాటం కొనసాగుతుందని వారు తెలిపారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుక



**కొడంగల్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి :** మంగళవారం కొడంగల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ నందరం ప్రశాంత్ మరియు వైస్ చైర్ పర్సన్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ శిల్పి, మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగ నిర్వహించారు. మొదటగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల ధరింపజేసి అనగా నివాళులు అర్పించి అనంతరం జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. అంతకుముందు మున్సిపల్ చైర్మన్ నందారం ప్రసాద్ గుప్తా మాట్లాడుతూ సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే మానవ విలువలకు ప్రాణం పోసిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ గారి సేవలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయి. ప్రస్తుత సమాజంలో అంబేద్కర్ గారి ఆలోచనలు మరింత అవసరం. ఇంకా సమాజంలో అసమానతలు, వివక్ష, అన్యాయం కొనసాగుతున్న ఈ కాలంలో ఆయన చూపించిన మార్గం మనకు మార్గదర్శకం. విద్య, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు ప్రతి ఒక్కరికీ అందేలా చేయాలంటే అంబేద్కర్ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టడం అత్యవసరం. డిజిటల్ యుగంలో కూడా సామాజిక విభేదాలు కనిపిస్తున్నాయి. ఈ సందర్భంలో అంబేద్కర్ గారి దృష్టి–ప్రతి వ్యక్తికి గౌరవం, హక్కులు, సమాన స్థానం–మన సమాజానికి అత్యంత అవసరం. ఆయన కలలుగన్న సమాజం అంటే కుల, మత, వర్ణ వివక్షలేని సమాజం. అందుకే ఈ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆయన ఆలోచనలను గుండెల్లో పెట్టుకుని, సమానత్వం మరియు న్యాయం కోసం కృషి చేయాలి. అదే ఆయనకు నిజమైన నివాళి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్ డైరెక్టర్ ఆసిఫ్ ఖాన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**అస్మత్‌పేట్ అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, సర్వే సత్యనారాయణ తదితర నాయకులు**



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 14.(ప్రజా జ్యోతి) :** భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయ ప్రదాత, జ్ఞాన జ్యోతి బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం ఉదయం అస్మత్‌పేట్ అంబేద్కర్ చౌరస్తా, బోయిన్ పల్లి సర్కిల్––3లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరయ్యారు. అలాగే ఓల్డ్ బోయిన పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొని నివాళులు అర్పించారు. సీనియర్ నాయకులు, మాజీ మంత్రివర్యులు సర్వే సత్యనారాయణ కూడా కార్యక్రమానికి విచ్చేసి అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ చూపిన రాజ్యాంగ మార్గం దేశ ప్రజాస్వామ్యానికి పునాది అని పేర్కొన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి విలువలను ఆయన దేశానికి అందించారని తెలిపారు.యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఓల్డ్ బోయిన్ పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయ సాధన ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, సామాజిక న్యాయం సాధించాలంటే అంబేద్కర్ బాటలో నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆల్ పార్టీ ముఖ్య నాయకులు, ఓల్డ్ బోయిన్ పల్లి––అస్మత్‌పేట్ ప్రాంతాల సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కుల సంఘాల ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కమిటీ కన్వీనర్లు:గడ్డం నర్సింగ్ రావు, బుర్రి యాదగిరి, కుమ్మరి దేవేందర్ (రాజు) ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన వేదిక కమిటీ సభ్యులు జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.టిఆర్ఎస్ పార్టీ నాయకులు నరేందర్ గౌడ్, మక్కల నర్సింగరావు, కర్రి జంగయ్య, లలిత గౌడ్, సీనియర్ నాయకులు కాంగ్రెస్ నాయకులుమాజీ మంత్రివర్యుల సర్వే సత్యనారాయణ, దండుగుల యాదగిరి,మల్లికార్జున్ యాదవ్ డివిజన్ అధ్యక్షులు శైనిషా, కనకరాజు,బిజెపి నాయకులు పప్పు పటేల్ వారి మిత్ర బృందం,జనసేన నాయకులు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్



**ఎల్బీనగర్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** ఎల్బీనగర్ చౌరస్తాలోని భారత రాజ్యాంగ నిర్మాత శ్రీ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయ కోవిదులు, రాజనీతిజ్ఞులు, అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన సంఘసంస్కర్త,భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు భారత రాజ్యాంగ నిర్మాతగా, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత నాయకుడు,ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్ సిద్ధాంత్ రెడ్డి సందీప్ రెడ్డి రమేష్ రెడ్డి రవీందర్ రెడ్డి బసంత్ శంకర్ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక సిబ్బంది సేవలు ప్రశంసనీయం

– ఎమ్మెల్యే టీఆర్ఆర్



**పరిగి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలో అగ్నిమాపక వారోత్సవాల (ఏప్రిల్ 14 నుండి 20 వరకు) సందర్భంగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... అగ్నిప్రమాదాలపై ప్రజల్లో అవగాహన చాలా అవసరమని తెలిపారు. చిన్న చిన్న నిర్లక్ష్యాల వల్ల పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశముందని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అగ్నిమాపక సిబ్బంది సేవలు ఎంతో ప్రశంసనీయమని తెలుపుతూ, వారి కృషి వల్ల అనేక ప్రాణాలు, ఆస్తులు కాపాడబడుతున్నాయని అన్నారు. ఈ వారోత్సవాల ద్వారా ప్రజల్లో భద్రతా చర్యలపై అవగాహన పెంపొందించడం ముఖ్య లక్ష్యమని వివరించారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి) :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పరిగి పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బడుగు బల హీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలను ఆయన స్మరించుకున్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో సమానత్వం సాధించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏయంసి చైర్మన్ సురేందర్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు, మీర్ తాహేర్ అలీ, శ్రవణ్ కుమార్, నయూమ్, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు ఎదిరే కృష్ణ, యువ నాయకులు బలాల పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు.

## సైడ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన సర్పంచ్

– అంబేద్కర్ విగ్రహం నుండి ఎస్సీ కాలనీ చివరి వరకు పూర్తి చేస్తాం

– ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

– అల్లాపూర్ సర్పంచ్ వడ్డె పెద్ద చెన్నప్ప



**తాండూరు, ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి :** ఎన్నో ఏండ్లుగా అస్తవ్యస్తంగా మారిన సైడ్ డ్రైనేజీ నిర్మాణం పనులను అల్లాపూర్ ఉప సర్పంచ్ కురువ శ్రీనివాస్ పలువురు వార్డు మెంబర్ల సమక్షంలో ప్రారంభించామని గ్రామ సర్పంచ్ వడ్డె పెద్ద చెన్నప్ప చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను స్థానికగా గ్రామపంచాయతీ వద్ద ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఆయన రూపొందించిన భారత రాజ్యాంగం ఎన్నో వర్గాలకు ఉపయోగపడుతుందని చెప్పారు. ఈరోజు ఒక శుభ సూచకంగా భావిస్తూ గ్రామంలో అభివృద్ధి పనులను కూడా ప్రారంభించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా సైడే అనేసి నిర్మాణం పనులను జెసిబి సహాయంతో కాలువ తీయడం జరుగుతుందన్నారు. ఇట్టి మురుగు నీటి కాలువ నిర్మాణం పనులను వర్షాకాలంలోగా పూర్తి చేస్తామన్నారు. అంతే కాకుండా రానున్న కొద్ది కాలంలోనే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని చెప్పారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామంలో కావలసిన మౌలిక సదుపాయాలతో పాటు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ప్రస్తుతం డ్రైనేజీలో నిర్మాణం పనులలో భాగంగా మురుగునీటి కాలువలో పేరుకుపోయిన ఇసుక, మట్టిని ట్రాక్టర్ల ద్వారా తరలించేందుకు ఏర్పాటు చేశామన్నారు. సైడ్ డ్రైనేజి నిర్మాణం పనులు పూర్తి చేయడంతో ఇక ఎలాంటి ఇబ్బంది ఉండదని గుర్తు చేశారు. మర్రి చెట్టు కూడలి నుండి ఎస్సీ కాలనీ చివరి వరకు సిసి డ్రైనేజీ నిర్మించేందుకు చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. ఈ కాలువ నిర్మాణం ద్వారా రానున్న వర్షాకాలంలో వచ్చే వరద నీటి ప్రవాహం కూడా ఈ కాలువ ద్వారానే బయటికి వెళుతుందని అన్నారు. ఈ కాలువలో ఉన్న మంచినీటి సరఫరా పైపులను కూడా సరి చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుర్వ శ్రీనివాస్,వార్డు సభ్యుడు శామప్ప,స్థానిక నాయకులు వడ్డె రమేష్, రహీమ్ తదితరులు ఉన్నారు.



# మండలవ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహా పలువురి నివాళులు
సమాన హక్కుల సాధనలో అంబేద్కర్ కృషి అపారమని వ్యాఖ్యలు

కొడిమ్యాల,ఏప్రిల్ 14,(ప్రజాజ్యోతి): రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయన విగ్రహానికి,చిత్రపటానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడని కొనియాడారు. ఐక్యరాజ్యసమితితో పాటు అనేక దేశాల్లో ఆయన జయంతి వేడుకలు నిర్వహించ బ దుతున్నాయ ని పేర్కొన్నారు. అంటరానితన నిర్మూలనకు అంబేద్కర్ చేసిన



కృషి అపారమని, రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించారని తెలిపారు. ప్రథమ న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ రచన సంఘ అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులు కల్పించడం, చట్టం ముందు అందరూ సమానులనే భావనను బలపరచడం, అస్పృశ్యతను నేరంగా ప్రకటించడం ఆయన కృషి ఫలితమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలు సమకాలిక సమాజానికి, ముఖ్యంగా యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

కథలాపూర్, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి): రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు కథలాపూర్ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కుల సంఘాల నాయకులు, వివిధ పార్టీల ప్రజా



ప్రతినిధులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేశారని ప్రశంసించారు. అసమానతలు, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడాన్నారు. ముందు చూపుతో చేసిన రాజ్యాంగం వల్ల దేశంలో అభివృద్ధిలో ముందుకెళ్తుందన్నారు. అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ముస్తాబాద్, ఏప్రిల్ 14
బందనకల్ గ్రామ పంచాయతీలో డా. బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి



వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ చిగురు నరేష్, బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు కోమటి అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజిక న్యాయం కోసం 1984లో స్థాపించ బడిన బహుజన సమాజ్ పార్టీ దళితులు, ఆదివాసీలు, ఇతర వెనుకబడిన తరగతులు (ఓబీసీలు) మరియు మైనారిటీల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. పార్టీ ఆశయ సాధన కోసం ప్రతి జిల్లాలో బీఎస్పీని బలోపేతం చేయడానికి అందరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ మన దేశంలో పుట్టడం మనందరికీ అదృష్టమని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో సమానత్వం, న్యాయం సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.

## దళిత, బహుజనుల ఆశాజ్యోతి అంబేద్కర్

ఇల్లంతకుంట ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని ముస్కాన్పేట కె సి ఆర్ కప్ క్రీడా ప్రాంగణం లో పొత్తూరు గ్రామంలో అంబేత్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిద్దం వేణు ఈ సందర్భంగా సిద్దం వేణు మాట్లాడుతూ బోధించు – సమీకరించు – పోరాడు" అన్న ఆయన పిలుపు మనందరికి



మార్గదర్శకమని, అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో కేవీఎన్ రెడ్డి, సిద్దం శ్రీనివాస్, మరిజె మోహన్ రావు, పట్నం శ్రీనివాస్, సావనపెల్లి అనీల్,ఎండి.సాదుల్, వంశీ, అవారు బాబు, ర్యాగటి రమేష్,సాయిప్రసాద్,పట్నం మహేందర్, కొమ్ము కనుకయ్య, కూనబోయిన రఘు,నందు, సత్యం, స్వామిచరణ్, రాచకొండ అనీల్, దాసు,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

విద్యతోనే సామాజిక మార్పు: చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి, ) బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి , రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని చొప్పదండి ఎమ్మెల్యే, జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్




బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే సహా కలెక్టర్ చిత్రా మిశ్రా, సీపీ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, సుడా చైర్మన్ కోమటీ రెడ్డి నరేందర్ రెడ్డి, ఉన్నత అధికారులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు. అంబేద్కర్ చిన్నతనం నుంచి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని.. ఖండాలు సముద్రాలు దాటి ఉన్నత విద్య అభ్యసించారని పేర్కొన్నారు. ప్రపంచంలోనే మేధావిగా పేరుగాంచారన్నారు. సుమారు 30 డిగ్రీలు పూర్తి చేసిన అంబేద్కర్.. నా సేవలు నా దేశానికే ఉపయోగపడాలనే ఉద్దేశంతో భారత దేశానికి వచ్చి సేవలందించారన్నారు. విదేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి.. అన్ని వర్గాలకు మేలు చేసేలా భారతదేశ రాజ్యాంగం రూపొందించడంలో కీలకపాత్ర పోషించారని వివరించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని గుర్తు చేశారు. పిల్లలను కూడా అంబేద్కర్ మాదిరి ఉన్నత చదువులు చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు పెద్దపీట వేస్తూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వానికి సాధ్యం కానీ ఎస్సీ వర్గీకరణ చేసిందన్నారు. కేబినెట్లో నలుగురు దళిత మంత్రులు ఉన్నారని.. స్పీకర్, డిప్యూటీ సీఎంగా దళితులే ఉన్నారని.. కరీంనగర్ జిల్లాలో ముగ్గురం దళిత ఎమ్మెల్యేల ఉన్నామని.. మమ్మల్ని సంప్రదిస్తే అండగా ఉంటామని పేర్కొన్నారు. కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు,ఆశయాలకు అనుగుణంగా మనం పనిచేయాలని కలెక్టర్ సూచించారు. వ్యక్తిగత ఎదుగుదల కంటే సామాజిక ప్రయోజనాలే గొప్ప అని చాటిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.
మనం అనుభవిస్తున్న రాజ్యాంగ ఫలాలకు అంబేద్కర్ కృషే కారణమన్నారు. ప్రజలు , సంఘాల నాయకులు ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని.. క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అంబేద్కర్ జీవిత చరిత్ర చదవాలని యువతకు సూచించారు.
సిపి గౌస్ ఆలం మాట్లాడుతూ అంబేద్కర్ చెప్పిన మాటలు నిరంతరం గుర్తుంచుకోవాలన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే మనం ఈ స్థాయికి చేరుకున్నామని పేర్కొన్నారు.
తాను ప్రభుత్వ విద్యాసంస్థల్లో, స్కాలర్షిప్ తో చదివి ఈ స్థాయికి చేరినట్లు సీపీ గుర్తు



చేసుకున్నారు.జ్ఞానం , చదువే అన్ని సమస్యలకు పరిష్కారమని బలంగా నమ్మిన అంబేద్కర్ ఆ రోజుల్లోనే లండన్ వెళ్లి ఉన్నత చదువులు చదివారని వివరించారు. ఆయన చదివిన చదువుకు ఎంతో సంపాదించే వారని.. కానీ దేశం కోసం తన జీవితం త్యాగం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. సుమారు 50 వేల పుస్తకాలు ఉన్న అతని ఇంటిని దేశంలోనే పెద్ద ప్రైవేట్ లైబ్రరీగా చెప్పుకుంటారని అన్నారు. కేంద్ర న్యాయ, కార్మిక మంత్రిగా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే★ మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో మనం ఎడ్యుకేషన్ పై దృష్టి సారించాలని పేర్కొన్నారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి★ అంబేద్కర్ అందరివాడని.. ఆయన ఆలోచనలను మనం ఆచరించి చూపాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో , మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, rdo మహేశ్వర్ మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 14( ప్రజాజ్యోతి ): కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సీతారాంపూర్లో ఉన్న ఏఎన్సీ సీబీఎస్ఈ మరియు నాన్-సీబీఎస్ఈ పాఠశాలల్లో యూకేజీ





విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ వెంకటేశ్వర జూనియర్ కాలేజీ విద్యాసంస్థల చైర్మన్ ఊట్కూరి మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు.మొదటగా వేదికపై ఏర్పాటు చేసిన సరస్వతి మాత విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ఆరంభించారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. పిల్లలతో పాటు తల్లిదండ్రులు కూడా నృత్య ప్రదర్శనలు చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.వేడుకల అనంతరం చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టాలతో పాటు వారి తరగతి గ్రూప్ ఫోటోలను జ్ఞాపికగా అందజేశారు. ఈ సందర్భంగా ఏఎన్సీ పాఠశాల డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ మాట్లాడుతూ, తల్లిదండ్రులు పిల్లలతో కలిసి వేడుకల్లో పాల్గొనడం ఎంతోఆనందదాయకమని పేర్కొన్నారు. చైర్మన్ ఊట్కూరి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, చిన్నారులు ఆటపాటలతో కూడిన ప్రాథమిక విద్యను పూర్తి చేసి కొత్త దశలోకి అడుగుపెడుతున్నారని, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. విద్యాసంస్థలపై నమ్మకం ఉంచి సహకరిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పిల్లలు అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి, కాంతాల రామ్ రెడ్డి, మేడ వెంకట వరప్రసాద్, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చరిత్ర గతిని మార్చిన సంఘసంస్కర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్

మండల వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ఎండపల్లి, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి : రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్





అంబేద్కర్ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఎండపల్లి మండల కేంద్రంలోని కూడలిలో మహనీయుల జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకకు మాజీ సింగిల్ విండో చైర్మన్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, కుల సంఘాల నాయకులు, వివిధ పార్టీల ప్రతినిధులు, అధికారులు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూచరిత్ర గతిని మార్చిన సంఘసంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎన్నో సామాజిక పరమైన అవమానాలతో,నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు,అనంతరం అతిథులకు జయంతోత్సవ కమిటీ తరపున శాలువతో ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, సి ఐ ఎ రాం నర్సింహ రెడ్డి, ఎస్ ఐ పి ఉదయ్ కుమార్,మహనీయుల జయంతోత్సవ కమిటీ చైర్మన్ చెన్న కుమారస్వామి,దళిత సంఘాల నాయకులు పలు పార్టీల నేతలు, అధికారులు ,వివిధ గ్రామాల సర్పంచ్ లు,అంబేద్కర్ అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు,మండల వ్యాప్తంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి,గుల్లకోట గ్రామ సర్పంచ్ గొల్లపల్లి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తుల సమక్షంలో, చిత్రపటానికి పూలమాలలు వేసి కేకు కట్ చేసి,పంచి పెడుతూ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు,అలాగే పలు గ్రామాల్లో ,వివిధ కుల సంఘాల నాయకులు,యువత ,గ్రామస్తులు అంబేద్కర్ అభిమానుల సమక్షంలో జరిగిన సంబరాలు అంబరాన్నంటాయి,అలాగే జయంతి నీ పురస్కరించుకొని చర్లపల్లి గ్రామంలో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 8 వ వార్డ్ సందర్శించి,ప్రతి నెల ఒక వార్డ్ ను సందర్శించి సమస్య పరిష్కారానికి కృషి చేసే ప్రయత్నం చేస్తామని సర్పంచ్ పడిదం లావణ్య మొగిలి తెలిపారు,అలాగే అంబేద్కర్ జయంతి నీ పురస్కరించుకొని ఆర్య వైశ్య నిరుపేద కుటుంబాల రాష్ట్ర అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా ప్రయాణికులకు,పరిసర ప్రాంతాల ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు,అలాగే జయంతి నీ పురస్కరించుకొని అభిమానులు నినాదాలు చేస్తూ డీజే చప్పుళ్ల మధ్య బిఆర్ అంబేద్కర్ పై అవగాహన కల్పించాలని ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు,

## భారతదేశం కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప రాజనీతి శాస్త్రజ్ఞుడు అంబేద్కర్

సర్పంచ్ ఎలుక ఆంజనేయులు

తిమ్మాపూర్ ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి ): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామా పంచాయతీ ఆవరణలో సర్పంచ్ ఎలుక ఆంజనేయులు ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా నివాళుల ర్పించడం జరిగింది ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది స్వీట్ పంపిణి చేయటం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంబేద్కర్ గారు భారతదేశం గర్వించే గొప్ప మేధావి, నవభారత రాజ్యాంగ నిర్మాత,అణగారిన వర్గాల



హక్కుల కోసం,ఆధునిక భారతదేశం కోసం అలుపెరగని పోరాటం చేసిన ఆర్థిక వేత్త, రాజకీయవేత్త,భారతరత్న,భారత దేశ రాజనీతి శాస్త్రజ్ఞుడు,డా. బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను వారు చూపిన బాటను ప్రతి ఒక్కరు అనుసరించాలని అప్పుడే అంబేద్కర్ గారికి నిజమైన నివాళులని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక ఆంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి ఉప సర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి వార్డుసభ్యుల బోయిని శంకరయ్య,కనపర్తి చంద్రశేఖర్, బోయిని సతీష్, కొర్రి వంశీ,నాయకులు బొంగాని రమేష్ భీరం మహేశ్వరి, తమ్మనవేని శ్రీనివాస్ యాదవ్ కనపర్తి రవి,అంజలి, చెవుల తిరుపతి పోతుగంటి కనుకయ్య,గంగారపు అశోక్ చింతల శ్రీనివాస్, కార్యదర్శి శ్రీధర్ గ్రామ ప్రజలు సిబంది తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట మండలంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి

గంభీరావుపేట ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండలంలో అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పలువురు ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ ప్రజాప్రతినిధులు నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం వారు పలువురు నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ అంటే ఒక ఆశయం అంబేద్కర్ అంటే ఒక అందరికీ ఆదర్శం ఒక అలుపెరుగన్నటువంటి సామాజిక విప్లవ చైతన్యం అందరి కోసం ఆదర్శమైన జీవితం గడిపిన ఒక గొప్ప వ్యక్తి అంబేద్కర్, అని ఈ సమాజంలో ప్రతి వ్యక్తి ధనం సంపదకు సంబంధం లేకుండా స్వేచ్ఛగా బతకాలని అన్ని హక్కులు సమానంగా ప్రతి ఒక్కరూ పొందాలని ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి ,బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ల హనుమాన్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, బిజెపి మండలాధ్యక్షుడు కోడే రమేష్ ,వార్డు సభ్యులు రెడ్డిమల్ల రాజనర్సు, దేవసాని కృష్ణ ,ఎగదండి స్వామి, పిట్ల శ్రీమతి, అక్క పల్లి లతా బాలయ్య, గ్యార దేవరాజు, ఏగదండి అర్జున్, వరలక్ష్మి , నరేష్, మరియు దళిత సంఘాలు శంకర్, నరసయ్య, పెండల బాలయ్య, తో పాటు పలు దళిత సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ
## సభ్యురాలుగా నాయిని సునీత నియామకం
- సునీత ఎంపికపై మండల ప్రజలు అభినందనలు



ముదిగొండ ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి) మండల కేంద్రమైన ముదిగొండ గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులుగా నాయిని సునీత ఎంపిక కావడం పట్ల ముదిగొండ మండల ప్రజలు తమ అభినందనలు తెలిపారు. తమ మండలానికి చెందిన సునీతను జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు ఎంపిక చేసెందుకు కృషి చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసి మందరపు నాగేశ్వరరావు బుల్లెట్ బాబు, ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు ఉసికల రమేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మండలానికి ప్రత్యేక శ్రద్ధ చూపినందుకు ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఎంపికైన వారి బాధ్యతలను అత్యంత అంకితభావం శతశుద్ధి తో నిర్వర్తిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ ఆచరించి ఆదర్శాలకు అర్థవంతమైన రీతిలో తోడ్పడతారని వారు కోరారు. ఈ కార్యక్రమం లో ముదిగొండ గ్రామశాఖ అధ్యక్షులు మందరపు ఉపేందర్ రావు,బీసీ సెల్ అధ్యక్షులు బురుగు శ్రీను, సేవదల్ అధ్యక్షులు కొమ్ము నరసింహారావు, నాయకులు జనని నాగేశ్వరావు, కొమ్ము హరికృష్ణ,అంతోటి నాగరాజు, ఉసికల నాగరాజు, బలంతు వెంకట్, బుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా డాక్టర్ బీఆర్
## అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



ముదిగొండ ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి) ముదిగొండ మండలం మాదిగ రిజర్వేషన్ పోరాటాల సమితి ఆధ్వర్యంలో తలపెట్టిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు మండల కేంద్రం ప్రధాన సెంటర్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ శ్రేణులు పాల్గొని జై భీమ్ నినాదాలతో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల ఇంచార్జ్ లంజపల్లి భద్రం మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు పడిశాల నాగేశ్వరరావు మాదిగ,ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు బొడ్డు అనిల్ మాదిగ, ముత్తారం ఎంఆర్పిఎస్ గ్రామ అధ్యక్షుడు కుక్కల గోపి మాదిగ, మాజీ ఎంపీపీ కొత్తపల్లి నాగలక్ష్మి, బొడ్డు రాంబాబు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం
- ముదిగొండ గ్రామ సర్పంచ్ కట్టకూరు ఉపేందర్



ముదిగొండ ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి)ముదిగొండ మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలువేసి నివాళులర్పించిన ఎస్సై హరిత,ముదిగొండ సర్పంచ్ కట్టకూరు ఉపేందర్ సర్పంచ్ మాట్లాడుతూ కొనసాగిస్తామని, గ్రామ అభివృద్ధికి తోడ్పడతామని, అంబేద్కర్ సాక్షిగా ఆయన విలువలను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ చెరుకూరి పార్వతి, మాజీ ఎంపీపీ కొత్తపల్లి నాగలక్ష్మి వార్డ్ మెంబర్ ఏసుపొంగు నాగమణి, సిపిఎం పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ ఆశయ సాధనే
## లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోట రాంబాబు



మధిర ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి) అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోట రాంబాబు అన్నారు. మధిర లోని అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కోట రాంబాబు మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మహత్తర విలువలను అందించిన మహానుభావుడు అని కొనియాడారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని, యువత అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోట జయరాజు, కొమ్ము శ్రీను, మేకల రమేష్, బొబ్బిళ్ళపాటి బాబురావు, కపిలవాయి సత్యనారాయణ రాజు, మారబత్తుల మోహన్ రావు, వెంపాటి రమేష్, వెంపాటి ప్రభాకర్, సోమ రవికాంత్, గద్దల శివకృష్ణ, ప్రఫుల్ కుమార్, మరపాక బాబురావు, నవీన్, క్రిస్టాపర్, పవన్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ జయంతి రోజున
## అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ
దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా విగ్రహావిష్కరణ





అశ్వాపురం, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అశ్వాపురం అంబేద్కర్ సెంటర్ నుంచి భారీ ఎత్తున బైక్ ర్యాలీ గౌతమ్ నగర్ కాలనీ వరకు నిర్వహించారు ఈ ర్యాలీలో ప్రముఖులు, యువత, రాజకీయ నాయకులు,కుల సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకుని కుల సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్టను బి ఆర్ ఎస్ మాజీ మండల అధ్యక్షులు కందుల కృష్ణర్జున్ రావు చేతుల మీదుగా నిర్వహించారు. మణుగూరు--కొత్తగూడెం ప్రధాన రహదారిపై ఉన్న బస్టాండ్ కూడలిలో ఈ విగ్రహాన్ని మండలంలోని దళితులు, సామాజిక వర్గాలు,అన్ని పార్టీల రాజకీయ నాయకులు ఐక్యంగా ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది..స్థానిక ప్రజలు, దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ ఆలోచనలు,సమాజానికి మార్గదర్శకమని వారు అణగారిన కులాలకు ఆయన మార్గదర్శకం అని పేర్కొన్నారు యువతకు ఆయన చూపిన దారి ఆదర్శప్రాయమని తెలిపారు.విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని అంబేద్కర్ ఖ్యాతిని ఆయన గొప్పతనం గురించి మాట్లాడారు.అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా ఆయన చేసిన గొప్ప పనుల గురించి దేశానికి చేసిన సేవలను వారు స్మరించుకున్నారు. సమానత్వం, న్యాయం, హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు.మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.దళితులంతా కలిసికట్టుగా పనిచేస్తేనే సమాజంలో మార్పు సాధ్యమని నాయకులు సూచించారులి.ఈ విగ్రహం అశ్వాపురం కేంద్రంలో ఉండటం వల్ల ప్రతి ఒక్కరికీ ఆయన చూపిన దారి మన మనసుల్లో మెదులుతూ ఆయన చేసిన సేవలో కొంతైనా మనం చేసుకోవడానికి అవకాశం ఉందని అన్నారు.ప్రజలు రోజూ దర్శించి ఆయన ఆలోచనలను ఆచరణలో ప్రతి ఒక్కరూ పెట్టాలని కోరారు.కార్యక్రమం అనంతరం అన్నదానం నిర్వహించారు.స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవా కార్యక్రమంలో భాగమయ్యారు.ఈ విగ్రహం ఆవిష్కరణ అశ్వాపురం అభివృద్ధి, సామాజిక చైతన్యానికి నిలువుటద్దంలా నిలుస్తుందని ప్రజలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు, యువత, అన్ని పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### మధిర పీఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో
## భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కి ఘన నివాళులు





మధిర ప్రజా జ్యోతి కులమతాలకు అతీతంగా ఐక్యంగా సమానత్వం తోముందుకు నడవడమే అంబేద్కర్ కు అందించే ఘన నివాళి పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావుజిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మ రెడ్డి ఆదర్శమూర్తి సంఘసంస్కర్త భారత జాతి గర్వించదగిన మహోన్నత వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఉదయం పి ఆర్ టి యు మధిర మండల శాఖ ఆధ్వర్యంలో మధిర అంబేద్కర్ సెంటర్లో గల అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మరెడ్డి మాట్లాడుతూ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ లోని ఒక మారుమూల గ్రామంలో జన్మించి బాల్యంలోనే అంటరానితనం, అస్పృశ్యత, అనేక అవమానాలను ఎదుర్కొని పట్టుదలతో ఉన్నత చదువులు చదువుకొని అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడి మనుషులంతా కులాలకతీతంగా ఐక్యంగా ముందుకెళ్లాలని చాటి చెప్పిన మహనీయుడు అంబేద్కర్ ని పేర్కొన్నారు. ప్రపంచంలోనే భారతదేశాన్ని గొప్ప ప్రజాస్వామిక దేశంగా నిలబెట్టిన భారత రాజ్యాంగ రూపశిల్పి మనందరి ఆదర్శ నాయకుడు గొప్ప సంఘసంస్కర్త బిఆర్ అంబేద్కర్ అని వారు పేర్కొన్నారు. వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను ముందుకు కు తీసుకవెళ్తూ కుల మతాలకు అతీతంగా మనుషులంతా ఐక్యంగా ముందుకు నడవడమే అంబేద్కర్ గారికి మనం అర్పించే -ఘన నివాళి అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ వి రవికుమార్ కొమ్ము శ్రీనివాసరావురాష్ట్ర బాధ్యులు షేక్ మదార్ మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి పోలే సుధాకర్ సీనియర్ నాయకులు కొలగాని ప్రసాదరావు మధిర మండల బాధ్యులు పిల్లి నరసింహారావు ఎండి.జమీర్ ఎల్.అప్పారావు మల్లెల శ్రీనివాస్ చేడే సతీష్ టి.అజయ్ కుమార్ ఎం.నాగేశ్వరరావు నాయకులు కేశవులు చిన్న వెంకటరావు శీలం శ్రీనివాస రెడ్డి, రత్నబాబు, వేము రాములు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ స్ఫూర్తితోనే ప్రజా పాలన
- మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత



మధిర ప్రజా జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశ భవిష్యత్తులో ముందుగానే ఊహించి దార్శనికత తొ రాజ్యాంగాన్ని రూపొందించి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం కొనియాడారు.మధిర మున్సిపాలిటీ 4వ వార్డు ఇల్లందులపాడులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఆ వార్డు పెద్దలు,యువకులు అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్వేచ్ఛాయుత భారతావని కోసం దేశం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు.ఆయన రాసిన రాజ్యాంగ విలువలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సంక్షేమం సామాజిక న్యాయం ధ్యేయంగా మధిర మున్సిపాలిటీ నూతన పాలకవర్గం పనిచేస్తుంది అని అన్నారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా,75 ఏళ్లుగా నిలిచిన రాజ్యాంగ విలువలను గౌరవించి, సామాన్యుడికి న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు, సామినేని రామనాథం,చావా వెంకటేశ్వరరావు, బోడిపూడి గోపీనాథ్, తాళ్లూరి రాధా కుమార్, తాళ్లూరి భాస్కర్, మారేపోగు లాజర్, కోట.సుబ్బారావు, నంద్రు సువార్త, సంగేపూ రామారావు, రవి ,శ్యామ్, రాజు, కశీభంపాటి, మురళీ, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఆర్టీఏ కార్యాలయం వద్ద గంజాయి పట్టివేత
- ఒక కిలో ఎండు గంజాయి స్వాధీనం - ఇద్దరు నిందితుల అరెస్ట్



భద్రాచలం, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి): ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం భద్రాచలం ఆర్టీఏ కార్యాలయం సమీపంలో నిర్వహించిన వాహన తనిఖీలలో ఒక కిలో ఎండు గంజాయి పట్టుబడింది.ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి. జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి. గణేష్, ఎన్‌ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ కె. తిరుపతి ఆదేశాల మేరకు ఖమ్మం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్మెంట్ సబ్‌ఇన్స్పెక్టర్ చావా శ్రీహరి రావు మరియు సిబ్బంది తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా అనుమానాస్పదంగా వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, అందులో ఒక కిలో ఎండు గంజాయి లభ్యమైంది. ఈ కేసులో కోటి రేఖ అరవింద్ కుమార్ (రాజపురం గ్రామం, అన్నపురెడ్డిపల్లి మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా), నక్క వాసు (ఎల్‌బీ నగర్, హైదరాబాద్)లను అరెస్ట్ చేశారు. వీరు ఒడిశా రాష్ట్రంలోని కలిమెల ప్రాంతం నుండి హైదరాబాద్‌కు గంజాయి తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు.స్వాధీనం చేసిన గంజాయి, ఒక ద్విచక్ర వాహనం, రెండు మొబైల్ ఫోన్లు మరియు ఇద్దరు నిందితులను తదుపరి విచారణ నిమిత్తం భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు. స్వాధీనం చేసిన వస్తువుల మొత్తం విలువ సుమారు లక్ష ముప్పై ఎనిమిది వేల రూపాయలు అని అధికారులు వెల్లడించారు. ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్, కానిస్టేబుల్లు రమేష్ బాబు, వీరబాబు, ప్రసన్న కుమార్, తిరుపతి, ఉపేందర్ పాల్గొన్నారు. గంజాయి అక్రమ రవాణాపై సమాచారం ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్ 18004252523కు సమాచారం అందించవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అధికారులు తెలిపారు.

## మనువాదాన్ని వ్యతిరేకించడమే అంబేద్కర్‌కు ఇచ్చే ఘన నివాళి
- బీజేపీ పాలనలో మనువాదం పెరుగుతోంది
- రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలంతా ఐక్యంగా పోరాడాలి - సీపీఎం మండల కార్యదర్శి: సత్రపల్లి సాంబశివరావు



మణుగూరు, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి) : మనువాదాన్ని వ్యతిరేకించడమే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు అన్నారు. మంగళవారం శ్రామిక భవన్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన మాట్లాడుతూ.... అంబేద్కర్ జననం ఒక సాధారణ కుటుంబంలో జరిగినప్పటికీ, ఆయన సాగించిన పోరాటం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగ నిర్మాతగా ఆయన్ని నిలబెట్టిందన్నారు. బిజెపి పాలనలో దేశంలో మనువాదం పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు లేకుండా చేస్తుందని ఘాటుగా విమర్శించారు. ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ అవకాశాలు రావాలని అంబేద్కర్ ఆశించాడని తెలిపారు. సమాజంలో మనువాద భావజాలంతో నిమ్న కులాల ప్రజలపై జరిగిన అసమానతలపై అంటరానితనం పై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడని చెప్పారు. భారత దేశంలో సామాజిక మార్పు కోసం అహర్నిశలు శ్రమించారన్నారు. ఎన్నో అవమానాలను దాడులను ఎదుర్కొన్నారని అయన మిలీనియం మహనీయుడని కొనియాడారు. తన కుటుంబం కంటే దేశ ప్రయోజనం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడిని కీర్తించారు. అంబేద్కర్ స్ఫూర్తితో దోపిడీ లేని సామాజిక అసమానతలు లేని సమాజం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా బిజెపి ప్రభుత్వం ఆరెస్సెస్ కనుసన్నల్లో భారత రాజ్యాంగం పై దాడి చేస్తోందని విమర్శించారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని సూచించారు. అనంతరం సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్పొరేట్, మతతత్వ శక్తుల మేలు కలయికతో దేశ సంపదను కొల్లగొడుతున్నారని, కులాల మధ్య మతాల మధ్య వైషమ్యాలు పెంచుతూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని తీవ్రంగా విమర్శించారు. కార్పొరేట్ మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా వర్గ, సామాజిక సంఘాలు ఐక్యంగా పోరాడటమే నేటి కర్తవ్యమని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మడి నరసింహారావు, బొల్లం రాజు, దామల్ల లెనిన్ బాబు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గడిదేసి అమాలి, నాయకులు ఆర్.శ్రీను, సాంబయ్య, స్వామిరెడ్డి అంజి, పి.నాగేశ్వరరావు, మున్సిపల్ రమాదేవి, సీత, హేమంతరావు, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మాదాసి అఖిల్, గుర్ర నరసయ్య, వావిలాల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై మండల స్థాయి సమీక్ష సమావేశం





పినపాక,ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పినపాక ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ సెక్రటరీలతో ఎంపీడీవో వెంకటేశ్వర రావు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ప్రణాళికలో భాగంగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామాల వారీగా అవసరాల గుర్తింపు, ప్రభుత్వ పథకాల సమర్థ అమలు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్యుత్, విద్యా సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అలాగే ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వేగంగా పరిష్కరించే విధంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని, ఎలాంటి లోపాలు లేకుండా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, సెక్రటరీలు పాల్గొన్నారు.

# వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

మొదటిపేజీ తరువాయి..

సమావేశాల్లో 'నారీ శక్తి వందనం అధినియమ్' బిల్లులో సవరణలు ప్రవేశపెడతాం. దీనిపై ఏమాత్రం ఆలస్యం జరిగినా అది భారతదేశ మహిళలకు అన్యాయం చేసినట్టే. 2029 లోక్‌సభ ఎన్నికల సమయానికి మహిళల రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని అంటూ దేశ మహిళలకు రాసిన లేఖలో మోదీ పేర్కొన్నారు. భారతదేశ కుమార్తెలు వారి హక్కుల కోసం జీవితాంతం వేచి చూడటం సబబు కాదు. చట్టసభల్లో వారి గొంతుకను గట్టిగా వినిపించే సమయం వచ్చింది. కేటాయించేలా చట్టంలో సవరణలు చేయనున్నారు. డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబాసాహెబ్ జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి



దీంతో ప్రజాస్వామ్యం కూడా దృఢంగా మారనుంది. జరగబోయే పార్లమెంట్ సమావేశానికి, రాజ్యాంగ సవరణ ఆమోదం కోసం, దేశం నలుమూలలా ఉన్న కోట్లాది మంది మహిళల ఆశీస్సులు కోరుకుంటున్నాను. మీరంతా మీ స్థానిక ఎంపీలకు లేఖ రాసి పార్లమెంట్ సభల్లో పాల్గొనాలని వారిని కోరండి' అని మోదీ ఆ లేఖలో రాసుకొచ్చారు. 2023 పార్లమెంటు సమావేశాల్లో నారీ శక్తి వందనం అధినియమ్' రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. చట్ట సభల్లో మహిళల రిజర్వేషన్లకు సంబంధించిన ఈ బిల్లులో సవరణలు జరుగుతున్నాయి. లోక్‌సభలో 1/3 వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని నిర్ణయించారు. అంటే మొత్తం 816 లోక్‌సభ స్థానాల్లో మహిళలకు దాదాపు 273 సీట్లను సందర్భంగా ఆయనకు ఘన నివాళులు. దేశ నిర్మాణ దిశగా ఆయన చేసిన కృషి ఎంతో స్ఫూర్తిదాయకం. ఒక న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు ఆయన జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి' అని ట్వీట్ చేశారు.మరోవైపు అంబేడ్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, తెలంగాణ సిఎం రేవంత్,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహా వివిధ రాష్ట్ర ప్రముఖ నేతలు నివాళులు అర్పించారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అలాగే అంబేడ్కర్ వాదులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయణ్ని గుర్తు చేసుకుంటున్నారు

## అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత

# కేసీఆర్‌దే

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేడ్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేడ్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. అంబేడ్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ఎ÷–లాన్ చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేడ్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేడ్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేడ్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఉందంటే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లేనని ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు ముక్కలవుతున్నాయని, అంతర్గత యుద్ధాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో 28 రాష్ట్రాలు ఉన్నా దేశం ఒక్కటిగా వర్ధిల్లుతుందన్నారు. అందుకు అంబేడ్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం తడకపల్లిలో బాబాసాహెబ్ విగ్రహాన్ని హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ కొందరివాడు కాదని.. అందరి వాడని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..'చాలా దేశాలు విడిపోతున్నాయి. అంతర్యుద్ధాలతో సతమతమవుతున్నాయి. స్వాతంత్య్రం వచ్చి ఇన్నేళ్లయినా దేశం ఒక్కటిగానే ఉంది. అందుకు అంబేడ్కర్ మహానుభావుడే కారణం. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలకు ఓటు హక్కు రావడానికి చాలా దశాబ్దాలు పట్టింది.

## చిక్కడపల్లి దేవస్తానం ఇవో సస్పెన్షన్

హైదరాబాద్,ఏప్రిల్14(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరంలోని చిక్కడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఈవో కే.రామాంజనేయులును దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు సస్పెండ్ చేశారు. మంగళవారం నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో అవకతవకలు గుర్తించిన కమిషనర్ ఈవోను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. దాతలు ఇచ్చిన బంగారు, వెండి ఆభరణాలపై సరైన లెక్కలు లేవని గుర్తించినట్లు అధికారులు తెలిపారు.






# పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

మొదటిపేజీ తరువాయి..

తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవు తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ ఎంతో.. మీ చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం మంగళవారం జరిగింది.



ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా.. కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో నేడు తెలంగాణలో అధికారంలోకి వచ్చామని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా వారికి నచ్చినట్లుగా మార్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే.. కాంగ్రెస్ అడ్డుకుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహూల్ గాంధీ పోరాట ఫలితంగా కులగణన చేశారని ప్రస్తావించారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తలు కీలక పదవులు పొందారని అన్నారు. భట్టివిక్రమార్క చేసిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయిందని ఉద్ఘాటించారు. ఖమ్మం గడ్డపై నిలబడి చెబుతున్నా.. వచ్చే ఎన్నిక కాదని.. ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. చేతనైతే తమ విజయాన్ని అడ్డుకోవాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తాము నెరవేరుస్తున్నామని తెలిపారు. ఖమ్మం నుంచే కాంగ్రెస్ విజయం ప్రారంభమైందని చెప్పుకొచ్చారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.






Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967